


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


## మోదీపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది -సీఎం




సంపుటి : 14 | సంచిక : 126 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 06-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## రాష్ట్రానికి ఇనుప ఖనిజం భారీ ఆస్తి



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇనుప ఖనిజం భారీ ఆస్తి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు.
- ఇనుప ఖనిజం ద్వారా ఆదాయంతోపాటు ఉపాధి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
- మంగళవారం రాజధాని అమరావతిలో గనుల శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.
- 2035 నాటికి ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందన్నారు.
- మిగిలిన ఐరన్ ఓర్ బ్లాకుల కేటాయింపునకు ఈ సందర్భంగా సీఎం కీలక సూచనలు చేశారు.

2030 నాటికి 30 మెట్రిక్ టన్నులు ఉత్పత్తే లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. తద్వారా 1.52 లక్షల ఉద్యోగాల సృష్టికి మార్గం ఏర్పడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఖనిజ వనరుల సద్వినియోగంపై అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో 1,938 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా స్టీల్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్సెలార్ మిట్టల్, జెఎస్‌డబ్ల్యూ భారీ ఉక్కు ప్రాజెక్టులకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయని చెప్పారు. 2035 నాటికి 113 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. భవిష్యత్తులో ఐరన్ ఓర్ వినియోగం 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ప్రాసెసింగ్‌కు ప్రత్యేక విధానం అమలు చేయాలని చెప్పారు.

## డిస్మిస్ చేయడమే



- పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు.
- 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.
- మూడుసార్లు అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మంగళవారం నాడు మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు.
- ప్రధాని ఎన్నికల కమిషనర్‌ను 'విలన్'గా పేర్కొన్నారు.
- ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడిందని, 100 స్థానాలను బీజేపీ లూటీ చేసిందని అన్నారు.
- పశ్చిమబెంగాల్ ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7తో ముగియనుంది.
- అయితే రెండ్రోజుల తర్వాత మే 9న కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ కీలక నిర్ణయం



చెన్నై: తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు విజయ్ సారథ్యంలోని టీవీకేకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది.

- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో పార్టీ ముఖ్యనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జయరాం రమేష్ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు.
- తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు కోసం టీవీకేకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.
- ఈ నిర్ణయాన్ని సమావేశానంతరం మీడియాకు కేసీ వేణుగోపాల్ తెలిపారు.
- ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని విజయ్ కోరారని వేణుగోపాల్ తెలిపారు. తమిళనాడు ప్రజలు బీజేపీని కోరుకోలేదని, లౌకిక ప్రభుత్వ ఏర్పాటు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమిళనాడు ప్రజలు తీర్పునిచ్చారని ఆయన చెప్పారు.
- టీవీకే విజ్ఞప్తి మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలని తమిళనాడు కాంగ్రెస్ యూనిట్‌కు తెలియజేశామని అన్నారు. తమిళనాడు యూనిట్ గురువారం ఉదయం సమావేశమవుతుందని చెప్పారు.



## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 37కు పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు 2026ను పార్లమెంట్ లో పెట్టే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లుతో ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కాకుండా ప్రస్తుతం న్యాయమూర్తుల సంఖ్య 34 37 (కొత్తగా నలుగురు న్యాయమూర్తులు ) పెంచడానికి వీలుకలుగుతుంది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో సుప్రీంకోర్టు మరింత సమర్థవంతంగా, వేగవంతమైన న్యాయం అందించడానికి దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. ఈ నలుగురు న్యాయమూర్తులు, సహాయక సిబ్బంది జీతాలు, ఇతర సౌకర్యాలకు అయ్యే ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి కేటాయించనున్నారు. సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) 1960 చట్ట ప్రకారం జడ్జిల గరిష్ఠ సంఖ్యను 10గా నిర్ణయించారు. అనంతరం 1960 చట్ట సవరణతో జడ్జీల సంఖ్యను 13కి, 1977 సవరణతో 17కి పెంచారు.సిజెఐను మినహాయించి.. సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్యను కేంద్ర కేబినెట్ 1979 చివరల్లో 15 మందికి పరిమితం చేసింది. ఆ తర్వాత సిజెఐ అభ్యర్థన మేరకు ఈ పరిమితిని తొలగించారు. 2008లో చేసిన చట్ట సవరణతో 25 నుంచి 30, చివరగా 2019లో సవరణతో 33కు పెంచారు.

## రాజీనామా చేసే ప్రసక్తే లేదు : మమతా



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఓడిపోలేదని, ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని టిఎంసి చీఫ్, సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ఆయుధాన్ని ఉపయోగించి బిజెపి 206 సీట్లతో భారీ మెజార్టీతో గెలుపొందింది. ఈ నెల 7వ తేదీతో అసెంబ్లీ పదవీ కాలం ముగియనుంది. కొత్త ప్రభుత్వ ఏర్పాటు చేయాలంటే.. సిఎంగా మమతా తన పదవికి రాజీనామా చేసి గవర్నర్‌కి అందించాలి. ఈ నేపథ్యంలో ఘోర ఓటమి పాలైన మమతా ఎన్నికల ఫలితాల అనంతరం మంగళవారం ఆమె నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమెను తన రాజీనామాను సమర్పించడానికి గవర్నర్‌ను కలుస్తారా అని మీడియా ప్రతినిధులు అడిగినప్పుడు ఆమె మాట్లాడుతూ.. 'మేము ఎన్నికలలో ఓడిపోలేదు. మమ్మల్ని ఓడించడానికే వాళ్ళు చేస్తున్న బలవంతపు ప్రయత్నం ఇది. అధికారికంగా, ఎన్నికల సంఘం ద్వారా వాళ్ళు మమ్మల్ని ఓడించవచ్చు. కానీ నేను మీకు చెబుతున్నాను.. నైతికంగా మేము ఎన్నికల్లో గెలిచాం' అని మమతా అన్నారు.

## మోదీ ఫ్రెండ్‌కు కంగ్రాట్స్



భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో.. (ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాం) సాధించిన ఘనవిజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. మోదీ సాధించిన ఈ విజయాన్ని 'చరిత్రాత్మకమైనది, నిర్ణయాత్మకమైనది' అని అభివర్ణిస్తూ వైట్ హౌస్ అధికార ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు. అభినందన సందేశంలో తమ మధ్య ఉన్న బలమైన స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నా స్నేహితుడు నరేంద్ర మోదీకి ఈ గొప్ప విజయం దక్కినందుకు అభినందనలు. భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఆయన నాయకత్వానికి ప్రజలు ఇస్తున్న గౌరవం' అని పేర్కొన్నారు. శాంతి, స్థిరత్వానికి కూడా కీలకమని వైట్ హౌస్ పేర్కొంది.

## ఎరువు బరువా

ఎరువుల ధరల పెంచేం దుకు కంపెనీలు సమాయత్తమ య్యాయి. కొత్త ధరలు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీ విధానం ప్రకటించిన తర్వాత కంపెనీలు తుది నిర్ణయం తీసుకోనున్నట్టు వ్యాపార వర్గాలు చెపుతు న్నాయి. కొత్త ఎమ్మార్పీలతో ముందుకొస్తున్న కంపెనీలు. అత్యధికంగా రైతులు వినియోగించే యూరియా, డీఏపీ ధరలు మాత్రం యథాతథంగా ఉంటాయి.



## ఇక సౌత్‌కోస్ట్ పరిధిలోకి



రైల్వేశాఖ పరంగా ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరింది. దశాబ్దాలుగా విశాఖ రైల్వేజోన్(సౌత్ కోస్ట్) ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రం సానుకూలంగా స్పందించడంతో.. విశాఖ జోన్ ఏర్పాటుకు రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ ఒకటో తేదీ నుంచి సౌత్‌కోస్ట్ రైల్వే కార్యకలాపాలు ప్రారంభమవుతాయని మంగళవారం ప్రకటించింది. సౌత్‌కోస్ట్ పరిధిలోకి రానున్నాయని, తద్వారా అభివృద్ధి చెందనున్నాయని జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ




**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మే 5 ) :--**

ఏప్రిల్ 25 వ తేదీ నిర్వహించిన పాలిటెక్నిక్ 2026 ప్రవేశ పరీక్షలో అర్ యస్ రంగాపురం గ్రామం లోని ప్రకృతి విద్యానికేతన్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతిభ చాటారని కరెస్పాండెంట్ నర్ల రవి కుమార్ రెడ్డి తెలియజేసారు.రంగాపురం గ్రామానికి చెందిన నర్ల గీతిక ప్రవేశ పరీక్షలో 120 మార్కులకు 112 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 617 వ ర్యాంకును, అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన గుర్కా దీక్షిత 120 మార్కులకు 111మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 808 వ ర్యాంకును సాధించారాని తెలియజేసారు. విద్యార్థులను, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## రైతులకు పాసుపుస్తకాల పంపిణీ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 5 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో మంగళవారం రెవెన్యూ శాఖ భూపట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ పద్మావతమ్మ అర్హులైన లబ్ధిదారులకు రాజముద్ర తో కూడిన భూ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. రైతులకు సంబంధించి మొత్తం 729 పాస పుస్తకాలలో, అందులో 131 టు పట్టా మార్పు చేయడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, కంచర్ల మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొని పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ ప్రజా ప్రతినిధుల తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మెట్ట ప్రాంతాల్లో అపార నష్టం

**చిత్తూరు సెంట్రల్, మే 5 పల్లె వెలుగు న్యూస్**

**మామిడి రైతు కన్నీరు**



జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాలు, బలమైన గాలులు మామిడి రైతులకు నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి. మొసలిమడుగులో నేల రాలిన కాయలు, విరిగిన కొమ్మలు. జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాలు, బలమైన గాలులు మామిడి రైతులకు నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి. బేనీషా, మల్లికా రకాలు మరో 10 రోజుల్లో చేతికి వస్తుందని భావించినా ప్రకృతి అనుకూలించలేదు. పలు మండలాల్లో వంద ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలినట్లు ఉద్యాన శాఖాధికారులు అంచనా వేశారు. తొలి దశలోనే పూత రాయిపోయినా, మిగిలిన పూతతో కాపు వచ్చి కాయపట్టినా, గాలివాన కారణంగా ఒక్కో తోపులో దాదాపు 30 శాతం కాయలు రాలిపోయాయి. కవర్లు కట్టినా ప్రయోజనం లేకపోయిందని పలు ప్రాంతాల రైతులు ఆవేదన చెందుతున్నారు మెట్ట, గుట్ట ప్రాంతాల్లోని తోతాపురి చెట్లపై గాలివాన ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు తెలిపారు. మండీకి చేరిన కాయలు. ఈ సీజన్‌లో తొలిసారిగా మామిడి కాయలు మంగళవారం చిత్తూరు మార్కెట్ యార్డుకు చేరాయి. రెండు మండీల్లో ఐదు టన్నుల కాయలు చేరాయి. రాలి దెబ్బతినడం, పక్వానికి రాకపోవడంతో కాయ ధర పలకలేదు. టన్నుధర రూ.2 వేలకే అమ్ముడు పోయింది. చేసేది లేక తక్కువ ధరకే కాయల్ని అమ్ముతున్నారు. కార్వేటినగరం, యాదమరి, గుడిపాల, బైరెడ్డిపల్లి, బంగారుపాళ్యం, పలమనేరు రూరల్, వి.కోట, తవణంపల్లి, విజయపురం, ఐరాల మండలాలపై గాలివాన ప్రభావం తీవ్రంగా పడింది.

# డోన్‌ప్యాపిలి జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ల సమగ్ర పరిశీలన రోడ్డు ప్రమాదాల నివారణకు బహుళ శాఖల సంయుక్త చర్యలు

**డోన్ పల్లె వెలుగు. మే 05 :-**


రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో డోన్ జాతీయ రహదారి 44పై అధికారులు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. ఎంవిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డోన్ నుంచి ప్యాపిలి వరకు ఉన్న ప్రమాదకర ప్రాంతాలు (బ్లాక్ స్పాట్లు) గుర్తించి వాటిపై సమగ్ర పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిపై వాహనాల రాకపోకలు, మలుపులు, వీక్షణ లోపాలు, సిగ్నలింగ్ సమస్యలు, రోడ్డు పరిస్థితులు వంటి అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ప్రమాదాలకు దారితీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు మరమ్మతులు చేపట్టడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం వంటి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి, సిఐలు, ఆర్టీసీ నంద్యాల జిల్లా అధికారులు, ఆర్టీసీ డిఎం, ఎస్సైతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉంచినట్లు వారు తెలిపారు.అలాగే డ్రైవర్లు ట్రాఫిక్



నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగంతో వాహనాలు నడపకూడదని, రహదారి భద్రతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు.

# జిల్లా ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి



**వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆశించిన పురోగతి లేదు.**

**సేవా రంగం పనితీరు తక్కువడ మెరుగుదలపై దృష్టి అవసరం.**

**వృద్ధిరేటును రూ. 50,711 కోట్లకు పెంచే లక్ష్యం.**

**తలసరి ఆదాయం పెంపుకు శాఖల సమిష్టి కృషి అవసరం.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఆర్థిక వృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా మానవ వనరుల కేంద్రంలో ఆర్థిక వృద్ధి లక్ష్యాల సాధనపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా సుమారు రు. 20,395 కోట్ల ఆదాయం సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో ఉద్యానవనం 37%, పశుసంవర్ధక శాఖ 32%, వ్యవసాయం 21%, మత్స్యశాఖ 4%, అటవీశాఖ 3% వాటా కలిగి ఉన్నాయని వివరించారు. గత సంవత్సరం రు. 16,000 కోట్ల ఆదాయంతో పోలిస్తే ఈ సంవత్సరం లక్ష్యం పెంచినప్పటికీ, ప్రస్తుతం సాధన ఆశించిన స్థాయిలో లేదని, కేవలం సుమారు 9.88% వృద్ధి మాత్రమే నమోదైందని తెలిపారు. పారిశ్రామిక రంగంలో 2024-25లో రు. 7,894 కోట్ల ఆదాయం సాధించగా, 2025-26లో రు.13,286 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. తయారీ రంగం, నిర్మాణ రంగం, గనులు మరియు విద్యుత్ రంగాలు ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధి సక్రమంగా లేకపోతే జిల్లా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించి 2024-25లో రు.17,999 కోట్ల సాధనతో 11.77% వృద్ధి నమోదు చేసినప్పటికీ, ఇతర రంగాలతో పోలిస్తే ఇది తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో కనీసం 15% వృద్ధిని సాధిస్తూ రు. 20,800 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి (జి డి డి పి)ను 2024-25లో రు. 43,694 కోట్ల నుండి 2025-26లో రు. 50,711 కోట్లకు పెంచాలని, తలసరి ఆదాయాన్ని రు. 2,05,327 నుండి రు. 2,35,209కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం వృద్ధి రేటు 10% వద్దే ఉండటం గమనార్హమని, నిర్దేశించిన 15% లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని శాఖలు మరింత కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కీలక పనితీరు సూచికల (కె.వి.ఎల్ ం) నమోదు విషయంలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు అదే సంవత్సరంలో నమోదు కావాలని, ఆలస్యం చేస్తే అవి పాత లెక్కల్లోకి వెళ్లిపోతాయని తెలిపారు. వివిధ శాఖలకు కేటాయించిన గ్రేడింగ్‌లో బి-గ్రేడ్ మరియు సి-గ్రేడ్ వచ్చిన విభాగాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పంట బీమా, ఉత్పాదకత, కౌలు రైతులకు రుణాలు, పాఠశాల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలు, పోలీసు శాఖలో కేసుల పరిష్కారం వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగడం అత్యంత ముఖ్యమని, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కనీసం 80% దాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొన్ని శాఖల్లో ప్రజల అసంతృప్తి అధికంగా ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో శుభ్రత, మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యత మెరుగుపరచడంలో సంబంధిత అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, లక్ష్య సాధనలో ఎటువంటి రాజీ ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన యము కిశోరం భూమా విఖ్యాత్





**దొర్నిపాడు మే 5 పల్లె వెలుగు న్యూస్**

గణాదిచౌడేశ్వరి దేవి, అంకాలమ్మ గంగాభవాని, దేవతల జ్యోతి తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన సీనియర్ విభాగానికి చెందిన ఎద్దుల బండలాగుడు పోటీలను మంగళవారం టిడిపి యువ నాయకుడు యువకిశోరంభూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చంద్రకోల చేతపట్టి పోటీలను ప్రారంభించారు 3,20,000ఆరు బహుమతులను ఆర్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,భార్గవ రామ్ నాయుడు, భూమా విఖ్యా త్ రెడ్డి చేతులమీదుగా అందజేస్తారని కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు పోటీల ప్రారంభానికి ఎస్సైశ్రీకాంత్ తన సిబ్బందితో హాజరయ్యారు, ఎలాంటి సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ఉండేవిధంగా ప్రశాంతంగా తిరుణాలను జరుపుకునేందుకుగట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లావ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి





**క్వింటా మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం రూవ 2,400లకు కొనుగోలు చేయాలి. సిపిఐ .**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లాలో మొక్కజొన్న రైతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కింట్రా మద్దతు ధర 2,400 రూపాయలు కొనుగోలు చేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శ్రీ వాణి కి డిమాండ్స్ తో కుడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, మహానంది మండల రైతు సంఘం నాయకులు రాజా పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రబీ సీజన్లో సుమారు 13 జిల్లాలో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూవ2,400లు మద్దతు ధర ప్రకటించింది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను రూ1,700లోపు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల క్వింటాకు రూ 700 చొప్పున ఎకరానికి రూ21 వేల నష్టం వస్తున్నది. మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే గణనీయమైన సంఖ్యలో ఉన్నారని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగాయని , కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి. మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదనతో అన్నారు . ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కజొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారని . కానీ ఇంతవరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాసం ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. వెంటనే ఈ కింది డిమాండ్స్ ను అమలు చేయాలని సిపిఐ గా కోరుతున్నామని అన్నారు. డిమాండ్స్ 1) రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. 2) ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూవ2,400లకు మార్కెఫెడ్, నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి. 3) ఇప్పటికే మార్కెట్లో అమ్ముకొని నష్టపోయిన రైతాంగానికి ధరల వ్యత్యాస పథకాన్ని అమలు చేయాలి. 4)కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం మొక్కజొన్నను వ్యాపారస్తులు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మొక్కజొన్న రైతులకు క్వింటా 2,400 మద్దతు ధర ఇవ్వాలి

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మే 5) :--**



మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ... సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి అనంతరం తహశీల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా మొక్కజొన్నకు గరిష్ట మద్దతు ధరల ప్రకారం 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, నంద్యాల జిల్లాలో రబీ సీజన్లో సుమారు15వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు 2,400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను 1,700 లోపు కొనుగోలు చేస్తున్నారని , దీనివల్ల క్వింటాకు 700 చొప్పున ఎకరానికి 21వేల నష్టం రైతులకు వస్తున్నది, మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే అధిక సంఖ్యలో ఉన్నారు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి, మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కకొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని కోరారు, కానీ ఇంత వరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాస ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు, పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి, కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం రైతుల గోడు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు, చంద్రమోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రదీప్, ఉదయ్, పూసల రాముడు, ధనుంజయ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్లపై దాడిని హత్యలు చేసినవారిని విచారణ లేకుండా వాట్ ఎన్కౌంటర్ చేయాలి

**ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

మర్డర్ చేసిన జగన్మోహన్ కుటుంబానికి 50 లక్షలు ప్రభుత్వం నిర్మించాలని అన్నారు .రాష్ట్రంలో ఎక్కడ చూసినా విలేకరులకు దాడులు హద్దు దాటి దాడిలు చేస్తుంటే ఏ ప్రభుత్వము కూడా ఇంతవరకు విలేకర్ల కోసం ఎటువంటి చర్యలు ముఖ్యంగా విలేకర్ల కోసం కోర్టు సపరేటుగా ఉండాలని అన్నారు నీది ఏ పార్టీ తెలియదు నీది ఏ క్యాటరు తెలియదు మీ తండ్రి పేరు తెలియదు నీ పేరు తెలియదు కానీ నువ్వు ఎవరన్నది విలేకరి రాష్ట్రానికి రాష్ట్ర ప్రజల కల్లా నువ్వు గుర్తుండేలా చేసే విలేకరిని, అంత అలస



అయిపోయాడు. విలేకర్ అంటే ఈ చరిత్ర రాసే వాడే విలేకరి రాజకీయం అధికారబలం అంగ బలం ధన బలం అన్ని ఉన్నవారు. ఒక వార్త రాసిన విలేకరిపై దాడులు చేయడం హత్యలు చేయడం దుర్భుశలాడడం అదేం పెద్ద పని కాదు ఒక విలేకరి అవాస్తవాలు దమ్ముండి రాసేవాడే అనుకుంటే పదో నష్ట దావా కేసులు వేసి అతని శపించవచ్చా అన్నారు. అంతేకానీ ఇలాంటి దాడులు చేసిన ఏ రాజకీయ పార్టీ చాలాకాలం మనుగడ చేసిన కాలం మనుగడ సాధించలేదు. చాలాకాలం మీడియా వల్ల విలేకరి వల్ల ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చే దాని వల్లే అధికారం అధికారం పోయే సుమ విజ్ఞానాలు ఇలాంటి దాడులను గుర్తిస్తారని ఆలోచిస్తారని గట్టి చర్యలు ఇలాంటి దాడులను గుర్తిస్తారని రాజకీయ పార్టీలకు విలేఖరి వీడియో ముఖ్యంగా మీకు ఉంటే మీరు అనుకున్నది పేపర్లో కాలుస్తారు.టీవీలో కానొస్తారు.అలాంటి విలేకరిని మీడియాని చిన్న చూపు చూడడం మానుకోవాలని అన్నారు .ఈ సమావేశంలో వడ్డే శంకర్, వడ్డే మనోహర్, వడ్డే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి జ్యోతుల ఉత్సవం



**దొర్నిపాడు మే 5 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామంలో అంగరంగ వైభవంగా 13 సంవత్సరాల తర్వాత నిర్వహించే గణాధి చౌడేశ్వరిదేవి,గంగాభవాని మహంకాళి అంకాలమ్మ దేవి బోనాల ఉత్సవ కార్యక్రమాలను గ్రామ పెద్దలు ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు, మంగళవారం చౌడేశ్వరి దేవి జ్యోతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు, గ్రామానికి చెందిన యాదవులు గంగాభవాని ఆలయ ప్రాంగణంలో కొలువైన పోతురాజుకు పూజలునిర్వహించి ఆనవాయితీ ప్రకారము చిన్నారులు సిద్ధుల వేషధారణతో నృత్యాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు, బుధవారము గంగాభవాని దేవి ఉత్సవ కార్యక్రమాలు ఉన్నట్లు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు.

# విజయలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ దుకాణం లైసెన్సు 15 రోజులు





**దొర్నిపాడు మే 5 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలం లో పంట లేని కాలం లో యూరియా విక్రయాలు నిర్వహించి నవిజయలక్ష్మి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసిడ్స్ వారి లైసెన్స్ పదిహేను రోజుల పాటు సస్పెండ్ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని శ్రీమతిప్రమీలతెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిల్లా వ్యవసాయ అధికారిఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంట లేని సమయం లో ఏప్రిల్ నెలలో ఎరువుల అమ్మకాలు చేపట్టినందుకు73,682 రూపాయల విలువ గల ఎరువుల అమ్మకాలునిలిపినట్లు తెలిపారు. అలాగే పంట లేని సమయం లో ఎరువుల విక్రయాలు చేపట్టకూడదని మండలం లోని ఎరువుల దుకాణదారులు అందరికి తెలియజేయడం జరిగింది అని ఆమె అన్నారు.

# మూగ జీవుల పట్ల దయ జాలి కలిగి ఉండాలి

**శ్రీనివాస్ యాదవ్ అనిమల్ బోర్డు ఉపాధ్యక్షుడు**

**దొర్నిపాడు మే 5 పల్లె వెలుగు న్యూస్**



ప్రతి మనిషి మూగ జంతువుల పట్ల దయ జాలి కరుణ దయార్ద్ర హృదయం కలిగి ఉండాలని డాక్టర్ అనిమల్ బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు గ్రామంలో జరిగే ఉత్సవాలలో ఎద్దుల పందాల విషయంలో వాటిని విచక్షణారహితంగా కొట్టకుండా ఎద్దులను రక్షించాలని అలాగే దేవత మూర్తులకు జంతుబలి ఇచ్చే విధానాన్ని రూపుమాపాలని దొర్నిపాడు ఎస్సై శ్రీకాంత్ కోరారు అలాగే ఊర్లోని పెద్దలందరూ కూడా మూగ జంతువుల పట్ల దయార్థ హృదయం కలిగి ఉండాలని జంతుబలి స్థానంలో మన ప్రాచీన కాలం నుండి పెద్దలు మనకు అనేక మార్గాలను సూచించడం జరిగింది మంచి జరగాలంటే సందర్భంలో చేస్తున్నటువంటి ఈ ఉత్సవాలలో మానవులు మృగాలుగామారడం చాలా దుర్మార్గం ఎన్ని రోజులు మనతోటి పెంచి ఆహారము నీరు భద్రత కల్పించి వాటిని విచక్షణారహితంగా గొంతు కోయడం భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అనిమల్ చట్టాల ప్రకారం శిక్ష రులవుతారని ఈ సందర్భంగా గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు దొర్నిపాడు సబ్ ఇన్స్పెక్టర్ జంతువు భలి జరగకుండా చూడాలని ఎస్ఐనికోరుతున్నట్లు ఆయన అన్నారు .

# ముస్లిం మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులకు సువర్ణ అవకాశం




10వ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.




**ఆదోని (పల్లె వెలుగు) :**

ఆదోని టిడిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు. ఆదేశాల మేరకు, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర వఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో మైనారిటీ ముస్లిమ్స్ విద్యార్థి విద్యార్థినులకు శుభవార్త పదవ తరగతి పాస్ అయిన ముస్లిమ్స్ విద్యార్థులకు ఇంటర్మిడియేట్ విద్య కోసం ఉచిత శిక్షణ, మరియు అన్ని రకాల వసతులు పూర్తిగా ఉచితం ఇందుకోసం టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. రేపు అనగా 06-05-2026 నుండి దరఖాస్తు ఆన్ లైన్ ద్వారా చేసుకోవచ్చు. 14-05-2026 న కర్నూల్ పట్టణం లొ పరీక్ష నిర్వహిస్తారు, ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ బేసిస్ మీద ఆధారపడి వుంటుంది, ఉత్తీర్ణలైన విద్యార్థులు లకు రాష్ట్రం లొ ఉన్న కార్పొరేట్ కాలేజుల్లో పూర్తిగా ఫీజులు మరియు వసతి సౌకర్యాలు, పుస్తకాలు,ట్యూషన్ ఫీజులు, భోజన వసతులు కూడా పూర్తిగా రాష్ట్ర వాక్ఫ్ బోర్డ్ చెల్లీస్తుంది. మరియు పోటీ పరీక్షలైన ఐ. ఐ. టీ-నీట్,/ జె ఇ ఇ./ఎంసెట్. లకు కూడా ఉచిత శిక్షణ ఇవ్వబడును. కావున ఈ సదాఅవకాశనికి రాష్టం లోని ముస్లిమ్స్ మైనారిటీ విద్యర్తినీ -విద్యార్థులు ప్రత్యేకంగా కర్నూల్ పార్లమెంట్ మరియు ఆదోని నియోజకవర్గం ముస్లిమ్స్ మైనారిటీ విద్యార్థినీ-విద్యార్థులు సదద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుచున్నాము. పూర్తి వివరాలు కోసం కింద తెలిపిన క్యూ. ఆర్. కోడ్ ను స్కాన్ చెయ్యండి, లేదా మైనారిటీ నాయకులను సంప్రదించండి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కె.యం.డి. అల్తాఫ్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి ఎం. షేక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ పాల్గొన్నారు.

# హోళగుంద మండలంలో విత్తన దుకాణాలపై అధికారుల తనిఖీలు








## రైతుల రక్షణ కోసం తనిఖీలుడ డీలర్లకు అధికారుల సూచనలు

**హోళగుంద పల్లె వెలుగు మే 05**

హోళగుంద, మే 5: హోళగుంద మండలంలో విత్తనాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు పలు విత్తన దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోరమండల్ ఫర్టిలైజర్స్, కిసాన్ మాల్, బిస్మిల్లా ఫెర్టిలైజర్స్, జువారి ఫార్మ్ హబ్ లిమిటెడ్, ప్రసన్న ఆంజనేయ సీడ్స్ దుకాణాలను అలూరు ఏడిఏ ఎం. చెంగళరాయుడు, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ కలిసి పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో విత్తనాల లైసెన్సులు, అనుమతి పత్రాలు, స్టాక్ రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మడం లేదా అనుమతి లేని విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బి ప్రతి కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. రైతులు కూడా అనుమతి ఉన్న దుకాణాల నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లు తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. విత్తనాల మొలకలో సమస్యలు లేదా పంట ఎదుగుదలలో లోపాలు తలెత్తినప్పుడు నష్టపరిహారం పొందేందుకు బిల్లు కీలకమని అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ లేదా లూజు విత్తనాలు విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# గాయత్రీ ఎస్టేట్ నుంచి సి-క్యాంప్ వరకు ఆక్రమణల తొలగింపు

## మున్సిపల్, పోలీస్ మరియు మెప్మా అధికారుల సంయుక్త ఆపరేషన్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా మున్సిపల్ అథారిటీ, ట్రాఫిక్ పోలీస్ మరియు మెప్మా విభాగాల టాస్క్ ఫోర్స్ టీమ్ మంగళవారం భారీ క్లీరెన్స్ ఆపరేషన్ నిర్వహించింది. గాయత్రీ ఎస్టేట్ నుండి సి-క్యాంప్ కూడలి వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను అధికారులు విజయవంతంగా తొలగించారు. ప్రధానాంశాలు: సంయుక్త తనిఖీలు: ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది మరియు మెప్మా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆక్రమణల తొలగింపు: ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ దుకాణాలు, తోపుడు బండ్లు మరియు రహదారిపైకి చొచ్చుకువచ్చిన నిర్మాణాలను తొలగించారు. హెచ్చరిక: రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణే ధ్యేయం: ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, నగరంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా నిరంతరం ఇటువంటి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు మరియు వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులకు సహకరించి, రహదారులను శుభ్రంగా ఉంచాలని కోరారు.

# సి ఎస్ ఐ చర్చిలో ప్రతిష్ట వేడుకలు





## వైయస్సార్ యువ నాయకులు వై ,ప్రదీప్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 5**

పెద్దకడబూరు మండల కేంద్రంలోని సి,ఎ,స్ఐ చర్చి లో ప్రతిష్ట వేడుకల్లో వైయస్సార్ యువ నాయకులు వై ,ప్రదీప్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి రాయలసీమ సిఎస్ఐ డయాసిస్ బిషప్ ఇసాక్ వరప్రసాద్ సన్, వేద నాయకులు చిన్న బాబు పాస్టర్ ముత్తు మనోహర్ బాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వేలాదిమంది మహిళలు పెద్దలు ప్రభువును ఆరాధించారు.

# విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు చక్రాలు స్కూటీ పంపిణీ



**ఆదోని (పల్లె వెలుగు) :**



పెద్ద తుంబలం వికలాంగురాలు కు మూడు చక్రాల స్కూటీ అందజేత. కృతజ్ఞతలు తెలిపిన పెద్ద తుంబలం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు. ఈరోజు ఆదోని నియోజకవర్గంలో, ఆదోని టిడిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు సహకారంతో పెద్ద తుమ్మలం గ్రామానికి చెందిన వికలాంగుడు హెచ్. సైరజ్ భాను మూడు చక్రాల స్కూటీ వచ్చిన సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ద తుమ్మలం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి సైరజ్ భాను అభినందించారు. ఈ సహాయం వల్ల ఆయన ఆమెకు జీవితం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ప్రజలకి పని చేస్తామని తెలిపారు.

# సంతజూటూరులో పోలీసులు, అధికారుల పర్యటన

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 5 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్సై జగన్మోహన్, ఏఎస్ఐ మహబూబ్ భాష, పోలీసులు , పెద్దదేవలాపురం, సంత జుటూరు, నారాయణపురం, చిన్నదేవలాపురం సచివాలయాలకు సంబంధించిన మహిళా పోలీసులు , డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీ సిబ్బంది పర్యటించారు. ఎస్సీ కాలనీలో తన ఇంటికి నీరు రావడం లేదని, ఇందుకు కాలనీలో కొందరు వ్యక్తులు, విద్యుత్ మోటార్లు వేసుకోవడమే కారణమని పేర్కొంటూ గ్రామానికి చెందిన ఓ న్యాయవాది సంబంధిత అధికారులకు గత ఏడాది డిసెంబర్ నెలలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ శాఖకు చెందిన అధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ కారణంగా మండల పరిషత్ అధికారులు పోలీసులను సంప్రదించడంతో, ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో ఎస్సీ కాలనీకి చేరుకున్నారు. ఎస్సీ కాలనీలోని రోడ్డు వెంట చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించారు. విద్యుత్ మోటార్లను కుళాయిలను అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తుండగా కాలనీవాసులు ఈ విషయంపై అభ్యంతరం చెప్పారు. విద్యుత్ మోటార్లు తొలగిస్తే తమ పరిస్థితి ఏమిటని కాలనీవాసులు పోలీసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై తాము కూడా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో అధికార యంత్రాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయారు. ఈ విషయంపై జోక్యం చేసుకొని ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ, కాలనీవాసులు అందరూ కలిసి మండల పరిషత్ అధికారుల వద్ద శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

# డోన్ రైల్వే స్టేషన్ లో అభాగ్యులకు నూతన వస్త్రులు పంపిణీ

**డోన్. మే 05 (పల్లె వెలుగు) :**



ప్రార్థన సమయం నిర్వాహకుడు జానప్రభాకర్ పుట్టినరోజు శుభ సందర్భంగా డోన్ రైల్వే స్టేషన్ లో ఉన్న అభాగ్యులకుఅనూతన వస్త్రములు పంపిణీ చేశారు. ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో సహాయం చేస్తారు అని నిసహాయులు ఎందరో ఎదురు చూస్తూ ఉంటారు. నీవేలి ఎందుకు కాకూడదు దేవుడు మనకు ఇస్తున్నాడు అంటే మనము బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న పేదలను జ్ఞాపకం చేసుకోవాలని. దాతల సహాయ సహకారాలతో గత 26 సంవత్సరాలు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేయుచున్నట్లు జానా ప్రభాకర్ తెలిపారు.

# బండి ఆత్మకూరులో భూముల బహిరంగ కౌలు వేలం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 5 :**

బండి ఆత్మకూరులో బుధవారం శ్రీ లక్ష్మీ జనార్ధన, ఆంజనేయస్వామి దేవస్థానములకు సంబంధించిన భూములను కౌలు నిమిత్తమై బహిరంగ వేలం ను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి ఏ నాగ ప్రసాద్ పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొన దలచినవారు వెయ్యి రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. 2026-27 వరకు కౌలు సవాలు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవస్థానమునకు పాత బకాయిలు ఉన్నవారు, దేవస్థానం పై దావాలు వేసిన వారు, పాటలో పాల్గొనరాదని పేర్కొన్నారు. ఏ కారణము తెలుపకయే పాట వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని కార్యనిర్వహణ అధికారికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపారు.

# మార్పును శాసించిన ప్రజా తీర్పు

**పల్లె వెలుగు :**



తమ బతుకులు బాగుపడాలనే సామాన్యుల ఆశలు స్థానిక వనరులతో జీవితంలో ఎదుగాలనుకున్న యువత కలలు హింసా దౌర్జన్యాలను నిరసిస్తూ రక్షణనుకోరిన సామాన్య ప్రజా వండిన పంటలకు గిట్టుబాటు ధఆశించేరైతుల ఎదురు చూపులు దశాబ్దాలైన తమ ఆశలు ఆకాంక్షలు తీరని నిరాశ అసంతృప్తి పాలనా వ్యవస్థను మార్చాలనే ప్రజల నిశ్చితాభిప్రాయానికి ఐదు రాష్ట్రాల అసెంబ్లీఎన్నికల ఫలితాలు అద్దంపట్టాయిపశ్చిమ బెంగాల్లో నాలుగోసారి పాగా వేయాలనుకున్న మమతా బెనర్జీ ఆశలను ఓటర్లు నేలకు దించారు15 ఏళ్ల మమత బెనర్జీ పాలనకు ఓటర్లు స్వస్తిపలుకుతూ మార్పు వైపు మొగ్గు చూపారు. దశాబ్దాల పట్టు సడిలిపోయింది. వారసత్వ కోటబద్దలైంది హింసను వీడి శాంతిని కోరుతూ అభివృద్ధి బాటలో అడుగులు వేస్తూప్రజాస్వామ్యంలో నవ చరిత్రను సృష్టించాయి.డిఎంకె లేకపోతే అన్నాడీఎంకే తప్ప మరో పారీ్జైకొట్టని తమిళ ఓటరు పంథా మార్చి టీవీకెను అధికారం అంచుల్లోకి చేర్చారు అవినీతి అరికట్టి నిరుద్యోగం స్థానికఉపాధి సృష్టి వాగ్దానాలు చేసిన విజయ్ పై విశ్వాసం ఉంచారు.పెరుగుతున్న ధరలు నిరుద్యోగం కుంభకోణాలపై ఆగ్రహించిన ఆగ్రహించిన కేరళ ఓటర్లు ఎల్డీఎఫ్ కువీడ్కోలు పలికారుశుష్క వాగ్దానాలు శూన్య హస్తాలు ప్రదర్శించే రాజకీయపార్టీలకుఈ ఫలితాలు తగిన గుణపాఠాన్ని నేర్పాయి.ఐదు రాష్ట్రాల్లోఓటర్లు సరికొత్త తీర్పుతోమార్పును శాసించారు.పాత గొంతుకలకు వీడ్కోలు పలుకుతూ మార్పు మంత్రాన్ని ఓటర్లు నిన దించారువాగ్దానాల బాటలో కొట్టుకుపోక అభివృద్ధి బాటలో అడుగులువేయాలని నిన్నటి పాలనపై నిరసన గళమెత్తిన ఓటర్లు వినూత్న తీర్పు నిచ్చారు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అని తమ తల రాతలు మారాలని చాటిన చైతన్యం ప్రజాస్వామ్య విజయానికి మచ్చుతునక అధికార దర్పం తగ్గాలని పాలనలో జవాబుదారీ తనం పెరగాలని ఓటు అనే ఆయుధంతో ప్రజలు మార్పును ఆశించారుప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజా కాంక్షలే లక్ష్యంగా ప్రజా స్వామిక పాలన సామాన్యుని సాధికారిత వర్ధిల్లాలి. ప్రగతి పురోగతి సాధనలో ప్రజా భాగస్వామ్యం పెరగాలి వికసిత భారత లక్ష్య సాధనలో ఓటర్ల తీర్పే భవిష్యత్తు రాజకీయాలకు దిక్సూచి కావాలి.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ వికాస వేదిక కరీంనగర్. (దేశంలో 5 అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ రాసిన కవిత)

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



**పల్లె వెలుగు -డోన్**



డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. డోన్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రజలకు తాగునీరు అందించడం అత్యవసరం. చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా మండుతున్న తరుణంలో బాటసారులకు, సామాన్య ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# విశ్వ కళ్యాణ కారకం రామాయణ పఠనం





**వెల్దుర్థి. మే 05 (పల్లె వెలుగు ) :**

ఆదికవి వాల్మీకి ప్రపంచానికి అందించిన పరమ కళ్యాణ కారకమైన గ్రంథం శ్రీమద్రామాయణమని, రామాయణంలోని ప్రతి అంశము ఈనాటికీ మానవులందరికీ మార్గదర్శనీయాలుగా ఉన్నాయని, శ్రీరామచంద్రుని సుగుణాలు, ధర్మ నిర్వహణ ఆచంద్ర తారార్కము అనుసరణీయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యక్రమనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కార్యక్రమాలు వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీమద్రామాయణ ప్రాముఖ్యంపై ధార్మిక ఉపన్యాసకులు సాహితీవేత్త కవి రాజహంస డాక్టర్ తొగట సురేశ్ బాబు ప్రవచించారు. ఉపన్యాసకులు మాట్లాడుతూ రామాయణము అన్నదమ్ముల అనుబంధానికి, భార్యాభర్తల అనురాగానికి, పాలకుల ధర్మ నిర్వహణకు, మానవుని పురుషార్థ సాధనకు అవసరమైన అన్ని అంశాలను తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి రంగస్వామి, గ్రామ పెద్దలు కారం రామిరెడ్డి, భజన మండలి అధ్యక్షులు కె. రుక్మాంగధ రెడ్డి, హార్మోనిష్టు గొల్ల చిన్నయ్య, భజన మండలి సభ్యులు తబలిస్ట్ టి. రామాంజనేయులు, వి. శేఖర్, భాష్యం శీలయ్య, చిన్న మాధన్న, సూర మాదన్న, ఎల్లయ్య, వి. రామకృష్ణ, సుంకన్న, చిన్న గోవింద రెడ్డి, బి. మద్దిలేటి, యం. చిన్న రాముడు, పి. సిద్దయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డోన్‌లో ఘనంగా 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ





డిజిటల్ విప్లవంతోనే గ్రామీణాభివృద్ధి - ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -డోన్**

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను బలోపేతం చేయడం పరిపాలనలో పారదర్శకత పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పొదుపు సంఘాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ బుక్ కీపర్లకు 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా గ్రామ స్థాయిలో పనితీరులో వేగం, సమర్థత పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా 5జి సాంకేతికతతో కూడిన ఈ ఫోన్లు బుక్ కీపర్ల పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. "స్వయం సహాయక సంఘాల డేటా నమోదు, లావాదేవీల పర్యవేక్షణ ప్రభుత్వ పథకాల అమలులో ఈ పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయి. డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సకాలంలో అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ స్మార్ట్‌ఫోన్లు మహిళల్లో డిజిటల్ విజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, బ్యాంకింగ్ సేవలను సులభతరం చేస్తాయని కొత్త ఉపాధి అవకాశాలను అన్వేషించడంలో తోడ్పడతాయని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరడంలో బుక్ కీపర్ల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలి.ప్రభుత్వం అందించిన సాంకేతిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు సేవ చేయాలి. నమోదు ప్రక్రియలో తప్పులు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త ప్రభుత్వం అనే నినాదంతో ప్రతి కుటుంబంలో ఒకరు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.పొదుపు మహిళలు, యువత ఈ అవకాశాలను ఉపయోగించుకుని వ్యాపార రంగంలో రాణించి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, బుక్ కీపర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల కోసం రైతుల ఆందోళన

**వినుకొండ, యడ్లపాడు :**



జొన్న, మొక్కజొన్న, శనగ పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు రైతుసంఘం ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు మండల కేంద్రాల్లో సోమవారం ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా శావల్యాపురం తహశీల్ధార్ కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని, పంట చేతికొచ్చి 15 రోజులు దాటినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని విమర్శించారు. మర్క్‌ఫెడ్ ద్వారా క్వింటాళ్ రూ.2400 మద్దతు ధరకు కొంటామనే ప్రకటన ఇంకా అమలులోకి రాలేదన్నారు. ఇప్పటికే రైతులు అప్పుల ఒత్తిళ్లతో ఇబ్బంది పడుతున్నారని, పంట అమ్ముకోవాల్సిన నేపథ్యంలో దళారులు క్వింటాళ్ రూ.1700కు మించి కొనడం లేదని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చందు మాస్టార్, సిహెచ్.సురేష్‌రాజ, గుంటుపాలెం, వైకల్లు, కారుమంచి గ్రామాల రైతులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులో తహశీల్ధార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ మండలంలో చిన్నసన్నకారు రైతులు వేలాది ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని, మిగతా పంటలు దెబ్బతినడంతో మొక్కజొన్నపైనే ఆశలు పెట్టుకుని ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని వివరించారు.లేకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చందు మాస్టార్, సిహెచ్.సురేష్‌రాజ, గుంటుపాలెం, వైకల్లు, కారుమంచి గ్రామాల రైతులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడులో తహశీల్ధార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ మండలంలో చిన్నసన్నకారు రైతులు వేలాది ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని, మిగతా పంటలు దెబ్బతినడంతో మొక్కజొన్నపైనే పంట చేతికొస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం వల్ల, దళారులకే పంటను అమ్ముకుని క్వింటాళ్‌కు రూ.700 వరకు రైతులు నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

# నీడనిచ్చే చెట్లను కాల్చిన నిందితుడికి చట్టం నీడలో రక్షణ







**దళితురాలు పెంచుకున్న చెట్లను కాల్చిన వ్యక్తికి చట్టం నీడలో రక్షణ కల్పిస్తున్న పెద్ద కడుబూరు ఎస్సై మారుతి.**

**బాపుల దొడ్డిలో బాధితులకు అందని ద్రాక్షలా న్యాయం.**

**ఎస్సై మారుతికి దళితులంటే చులకనా లేక నిందితులంటే ప్రేమనా. మనిషంత చెట్టుని కాల్చినా మసకబారిన ఎస్సై కన్నులు.**

**ఆదోని (పల్లె వెలుగు ) :**

ఎవరిపైన అయినా దాడి చేస్తే చెట్టంత మనిషిని కొడుతున్నారు అంటాం అలాంటిది మనిషిలా మమకారంతో పెంచుకున్న మనిషి అంత నీడనిచ్చే చెట్టునే కాల్చివేసిన ఘటన చట్టం అతనికి చుట్టంగా మారిన సంఘటన పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ లో చూడవచ్చు. వివరాల్లోకి వెళితే పెద్ద కడుబూరు మండలం బాపుల దొడ్డి గ్రామంలో దళితురాలు మాణిక్యమ్మ తనకు చెందిన కొట్టాలకు పక్కన రెండు టెంకాయ చెట్లు పెంచుకుంది. దళితురాలైన మాణిక్యమ్మపై కక్ష పెంచుకొని అహంకార మదంతో బోయ మునిగేరి నరసింహులు అనే వ్యక్తి కాపుకు వచ్చిన టెంకాయ చెట్లకు నిప్పు పెట్టడం జరిగింది. నిప్పు పెట్టిన వ్యక్తిపై నిప్పులు చేరగాల్సిన పెద్ద కడుబూరు మండల ఎస్సై మారుతి నిప్పులు కురిపించకపోగా అతనిపై చల్లని చూపు చూపించడం ఏంటని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.చట్టం ద్వారా బాధితురాలికి న్యాయం చేయాల్సిన ఒక ఎస్సై చెట్టును కాల్చిన వ్యక్తికి చట్టం నీడలో రక్షణ కల్పించడం దేనికి సంకేతం. దళితులంటే చులకననా లేక నిందితులంటే ప్రేమనా అన్నది తెలియాలి. ఏ ఆర్థిక ప్రయోజనాలో అడ్డం పెట్టుకుని నిందితులకు సహాయం చేస్తున్నాడు అన్నది సుస్పష్టంగా అందరికీ అర్థమయ్యే విషయం. బాధితులకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై నిందితులకు రక్షణ కల్పిస్తుంటే పోలీస్ స్టేషన్లో బాధితుల ఆర్తనాదాలు అరణ్య రోధనలా మారిపోయాయి. ఈసారి చెట్లకు నిప్పు అంటించి కాల్చారు మరొకసారి ఇల్లును మమ్మల్ని కాలిస్తే దిక్కెవరు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగి 30 రోజులు గడిచినా బాధితులు పలుమార్లు తమ దగ్గర ఉన్న ఆధారాలతో మరియు సిసి టీవీ ఫుటేజీతో స్టేషన్కు వెళ్లి తమ గోడు విన్నవించుకోగా ఎస్సై వారినే దూషించడం పరిపాటిగా మారిపోయింది. దాంతో విసుగు చెందిన బాధితురాలు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిన కదిరికోట బతుకమ్మ ను న్యాయం చేయమని ఆశ్రయించడం జరిగింది. దాంతో ఆమె బాధితులతో పాటు సోమవారం జిల్లా హెడ్ క్వార్టర్ లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు హాజరై ఎస్పీ బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అయినా కూడా ఎస్సై బాధితులకు న్యాయం చేయకుండా బాధితుల ఉద్దేశపూర్వకంగా కాల్చిన, మరియు దళిత బాధితురాలికి ఆర్థిక నష్టాన్ని కలిగించే విధంగా నీడను, ఫలాలను ఇచ్చే చెట్టును కాల్చిన బోయ నరసింహులుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేని పక్షంలో తమ సంఘం ద్వారా పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయిస్తామని బతుకమ్మ హెచ్చరించారు. అసలు పోలీస్ స్టేషన్లు ఉన్నవి బాధితుల కోసమా లేక నిందితుల కోసమా అంటూ ఆమె మండిపడ్డారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు మరియు జిల్లా కలెక్టర్ సిరి బాధితుల తరపున చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని లేకపోతే కలెక్టరేట్ ముందు మౌన ప్రదర్శన మరియు మున్ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని పేర్కొన్నారు.

# జొన్నల కొనుగోలులో పక్షపాత వైఖరి



**లారీని అడ్డుకున్న రైతాంగం**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 5 :**

జొన్నల కొనుగోలు విషయంలో కొందరు వ్యక్తులు పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని నిరసిస్తూ రైతాంగమంతా జొన్నల లారీని అడ్డుకొని నిలిపివేసిన సంఘటన బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. సోమవారం నాడు గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డీసీఎంఎస్ సొసైటీ ద్వారా సివిల్ సప్లై శాఖకు చెందిన అధికారులు క్వింటాకు ప్రభుత్వ రేటు ప్రకారం 3699 రూపాయల ధరను నిర్ణయించారు. హమాలీ చార్జీల క్రింద 24 రూపాయలు అదనంగా ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుంది., రైతుల నుండి కొనుగోలు చేసిన సొమ్ము డైరెక్టుగా రైతుల అకౌంట్లోనే జమవుతాయి. దీనికోసం రైతులు ముందే రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది దగ్గర ఆన్లైన్లో నమోదు చేసుకున్న తర్వాత షెడ్యూల్ ప్రకారం తేదీలు నిర్వహించడం జరుగుతుంది. ఆ నిబంధనల మేరకే షెడ్యూలు ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మంగళవారం మధ్యాహ్నం రెండు లారీల మేరకు జొన్నలను ఎత్తడం జరిగింది. మధ్యాహ్నం నుండి గ్రామానికి చెందిన ఒక నాయకుడు షెడ్యూల్ను పక్కనపెట్టి తనకు అనుకూలంగా ఉన్న రైతులతో లారీలో లోడింగ్ చేయించారు. ఈ విషయంపై అక్కడే ఉన్న అధికారి ఒకరు షెడ్యూల్లో లేని రైతుల జొన్నలను లారీలో లోడ్ చేస్తున్నారని మొత్తుకున్నప్పటికీ వినకుండా లారీలో బస్తాల ను ఎక్కించారు. దీనితో ఈ విషయంలో ఏమీ చేయలేక కొనుగోలు చేస్తున్న అధికారి అక్కడి నుండి నిష్క్రమించారు. సోమవారం మూడు లారీలలో 2110 బస్తాలను గోదాముకు తరలించామని మంగళవారం రెండు లారీలలో 1500 బస్తాలు తరలించినట్లు ఇన్చార్జి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆన్ లోడింగ్ చేసిన లారీకి సంబంధించి ట్రాక్ సీట్ జనరేట్ చేయలేదని కొనుగోలు కేంద్రం ఇంచార్జి మౌలాలి పరమటూరు రైతులకు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం రైతుల నుండి జొన్నలను కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహించి జొన్నలలోడుతో ఉన్న లారీని నిలిపివేశారు. ఆ సమయంలో అటువైపు వెళుతున్న బండి ఆత్మకూరు తాసిల్దార్ పద్మావతిమ్మకు తమ సమస్యలను గురించి చెప్పుకున్నారు. ఈ విషయంపై స్పందించిన తాసిల్దార్ పద్మావతమ్మ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో చరవాణి ద్వారా మాట్లాడారు. పరమటూరు గ్రామంలో షెడ్యూల్ ప్రకారము జొన్నలు కొనుగోలు చేయడం లేదని స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ సూచించారు. బండి ఆత్మకూరు మండలంలో 2528 ఎకరాలలో జొన్న పంటలు సాగు చేయగా 7230 క్వింటాలు జొన్నలు కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రైతుల కు సంబంధించిన జొన్నలను కొనుగోలు చేయకుండా అధికార పెత్తనంతో కొనుగోలు చేయడమేమిటి అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# నేడు కర్నూలు నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు అశోక్నగర్లోని నీటి శుద్ధి కేంద్రంలో 600 మిల్లీమీటర్ల డయా వాల్వ్ మరమ్మత్తులు చేపట్టిన కారణంగా బుధవారం వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మపేట, చల్లా కాంపౌండ్, గాంధీ పార్క్, మున్సిపల్ ఆఫీస్ ప్రాంతం, ఖాదక్పురా, అశోక్నగర్, ఓల్డ్ బస్టాండ్ ఏరియా, వన్టౌన్, భాస్కర్నగర్, బంగారుపేట, కొత్తపేట, ప్రకాష్నగర్, విట్టల్నగర్, కేఈ మాదన్ననగర్, బుధవారపేట, జొహరపురం, ఎన్సీసీ క్యాంటీన్ ఏరియా, బీ క్యాంపు, అబ్బాస్నగర్, ఓల్డ్ కల్లూరు, ఎస్ఏపీ, న్యూ బస్టాండ్ ఏరియా, లేబర్ కాలనీ తదితర ప్రాంతాల్లో బుధవారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. గురువారం నుంచి నీటి సరఫరా యథావిధిగా కొనసాగుతుందని, ప్రభావిత ప్రాంతాల ప్రజలు గమనించి, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# మే 10 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**పురుషులు , మహిళల ప్రత్యేక విభాగాలలో.**

**నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో.**

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీ , ఆదివారం ఉదయం 9 గంటల కు టెక్కే లో భరతమాత గుడి ఎదురుగా ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నంద్యాల జిల్లా స్థాయి టీం విభాగం పురుషులు మరియు మహిళలకు ప్రత్యేక విభాగాలలో చెస్ పోటీలు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, కె.వి.ఆర్ హాస్పిటల్ ప్రముఖ ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఆనంద గుప్తా, కరస్పాండెంట్ కృష్ణ సాయి రోహిత్ ల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# మక్తర్ భాషకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి

**రుద్రవరం. పల్లె వెలుగు :**



రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మక్తర్ భాషకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. రుద్రవరం రేంజిలో గత 4 సంవత్సరాల నుంచి ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఉన్నతాధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పించి కడప జిల్లా కడప డివిజన్ సిద్ధవటం అటవీ క్షేత్రానికి బదిలీ చేశారు. పదోన్నతి పొందిన మక్తర్ భాషను పలువురు ఉన్నతాధికారులు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్తూరు సుబ్బరాయున్ని దర్శించుకున్న ఆల్ ఇండియా రైడర్ రాము

**పాణ్యం మే 5 పల్లె వెలుగు :**



సైకిల్ యాత్రకుడు రాము ఆచార్యను సత్కరించిన కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి...సేవ్ ట్రీస్ సేవ్ వాటర్ అనే నినాదంతో విశాఖపట్నం కి చెందిన కర్రీ రాము ఆచార్య (21) సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తూ పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామానికి చేరుకున్న సందర్భంగా కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి మరియు కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు. విశాఖపట్నానికి చెందిన 21 ఏళ్ల యువకుడు కర్రి రాము ఆచార్య పర్యావరణ పరిరక్షణ కోసం "సేవ్ ట్రీస్ సేవ్ వాటర్" అనే నినాదంతో సైకిల్ యాత్రను కొనసాగిస్తూ నేపాల్, భూటాన్ దేశాలతో పాటు భారతదేశంలోని 28 రాష్ట్రాలు, మరియు కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్నో దేవాలయాలు సైకిల్ మీద ప్రయాణం చేస్తూ మొత్తం 51,000 కిలోమీటర్ల సైకిల్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ స్వామి కుటుంబ సభ్యులు తమ నివాసానికి ఆహ్వానించి, పర్యావరణ పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్న ఆయనను అభినందించి, వేద ఆశీర్వచనం చేశారు.

## బిజెపి ప్రభంజనం, మోది నాయకత్వం వర్ధిల్లాలి, బిజెపి నాయకుడు పెండేకంటి రాముడు





**కోసిగి మండలం :- పల్లె వెలుగు మే 5**

పల్లె వెలుగు న్యూస్ ఈరోజు ఐదు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆధారంగా పశ్చిమబెంగాల్లో బిజెపి బంపర్ ఆఫర్ ఇట్టుకొట్టింది మరియు అస్సాంలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించింది ఈ సందర్భంగా మండల బిజెపి కార్యాలయంలో బిజెపి పెండేకల్ చిన్న రాముడు ఆధ్వర్యంలో రాముడు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తూ ప్రజల మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో నరసప్ప తిమ్మరాజు తమ్మిన గెరి కృష్ణ పెండేకల్లు తమ్మన్న పెండేకల్లు నరసింహులు తిప్పలదొడ్డి తాయన్న తదితరులు పాల్గొన్నారు.

## హంటా వైరస్ తో నడి సంద్రంలో క్రూయిజ్ నౌక



**కేప్ టౌన్ : పల్లె వెలుగు**

అత్యంత అరుదైన హంటా వైరస్ వెలుగు చూడటంతో క్రూయిజ్ నౌకలో నడిసంద్రంలో నిలిచింది. ఈ వ్యాధితో నౌకలో ఇప్పటికే ముగ్గురు ప్రయాణికులు మరణించగా, మరో ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని నౌక నిర్వాహకులు తెలిపారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని కేప్ వేర్డ్ తీరంలో ఈ నౌక సహాయం కోసం వేచి చూస్తోందని పేర్కొన్నారు. వివరాల ప్రకారం.. డచ్ నౌక ఎంవిహోండియస్ సుమారు 150మంది ప్రయాణికులతో అర్జెంటీనా నుండి అంటార్కిటికా , దక్షిణ అట్లాంటిక్ లోని పలు ద్వీపాలకు వారం రోజుల పాటు ప్రయాణించాల్సి వుంది. అయితే ఈ నౌకలోని ప్రయాణికులు అరుదైన హంటా వైరస్ బారిన పడ్డారు. దీంతో పశ్చిమ ఆఫ్రికా తీరంలోని కేప్ వేర్డ్ ద్వీపానికి చేరుకుని స్థానిక ఆరోగ్య అధికారుల నుండి సహాయం కోరింది. అయితే ప్రయాణికులు దిగేందుకు అనుమతించలేదని నెదర్లాండ్స్ ఆధారిత ఆపరేషన్ ఓషన్ వైడ్ ఎక్స్ పెడిషన్స్ సోమవారం తెలిపింది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రస్తుతానికి ఆ నౌకను రేవులో నిలిపేందుకు అనుమతించబోమని, తీరానికి దగ్గరగా బహిరంగ జలాల్లోనే ఉంటుందని కేప్ వేర్డ్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. హంటా వైరస్ ఎలుకల ద్వారా వ్యాపించే ఒక వ్యాధి. ఇది ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ఒక ప్రకటనలో పేర్కొంది. ఇది నౌకలో ఎలా వ్యాప్తి చెందిదో తెలియరాలేదని తెలిపింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇద్దరు వైద్యులు, ఒక నర్సు , టెక్నీషియన్ తో కూడిన వైద్య బృందాన్ని మూడు విడతలలో ఓడ వద్దకు పంపినట్లు కేప్ వెర్డేలోని ఔనూ అధికారి డాక్టర్ ఆన్ లిండ్‌స్ట్రాండ్ తెలిపారు. ప్రయాణికులను అంబులెన్స్ ద్వారా ఓడ నుండి విమానాశ్రయానికి తరలించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. ఒకవేళ ప్రయాణికులను తరలించలేకపోతే, స్పెయిన్ దీవులలో ఒకటైన టెనెరిఫ్ లేదా లాస్ పాల్మాస్ ఓడరేవుకు తరలించే ప్రయత్నం చేస్తామని అన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి వేగం

**మే నెల లక్ష్యాల మేరకు పంపిణీ పూర్తి చేయాలి: సీసీఎల్ఏ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో ఈ నెలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ విషయాన్ని వివరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ తదితర అంశాలపై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ల్యాండ్ అండ్ సర్వే విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ, మే నెలకు కేటాయించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన పాస్ పుస్తకాల కోసం రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకుని, ప్రచురణకు ముందు అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్





**ఆలూరులో మహిళల భద్రత పై అవగాహన సదస్సు.**

**" మీ రక్షణ - మా బాధ్యత " అవగాహన కార్యక్రమం.**

**మహిళల రక్షణ కవచం శక్తియాప్ వినియోగిం చుకోవాలి.**

**చట్టాల పై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయి.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్ .**

మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు " మీ రక్షణ – మా భాధ్యత " పేరుతో ఆలూరు మండల కేంద్రంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ లో మంగళ వారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు . ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయంలో సంకొచం లేకుండా పోలీసులను సంప్ర దించాలని మహిళలకు పిలుపుని చ్చారు. చట్టాలపై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళల భద్రతకు చట్టాలు ఉన్నా యన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చట్టాలుఉన్నాయన్నారు.మహిళలకు ఓటు హక్కు, ఆస్తిలో సమాన భాగ హక్కులు ఇచ్చారన్నారు. పోక్సోచట్టం , బాల్యవివాహాలచట్టం,నిర్భయచట్టాలు ఉన్నా యన్నారు. పని ప్రదేశంలో, సమా జంలో ఎమైనా మహిళల పై అఘా యిత్యాలు జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేయా లన్నారు. ఎలాంటి భయాలు లేకుండా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యా దులు చేస్తనే చట్టాలు ఉపయోగ పడతాయ న్నారు. మహిళల భధ్రత మనందరి భాధ్యత అన్నారు. మహిళలపై జరుగు తున్న అఘాయిత్యాలను అరికట్టేం దుకు జిల్లా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టిం దన్నారు. పోలీసుస్టేషన్ కు రాకుండా మహిళల రక్షణ కవచంవంటి శక్తియాప్ ఆధునిక సాంకేతిక సదు పాయాలను మహిళలు వినియో గించుకోవాలన్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహా యం పొందవచ్చని, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటోంద న్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీ సులకు సమాచారం ఇవ్వా లని, అత్య వసర సహాయం కోసం డయల్ 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగిం చాలన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయ న్నారు. పత్తి కొండ డిఎస్పీ వెంకట్రా మయ్య మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని కోరా రు. వేధింపులు జరిగినప్పుడు వెం టనే పోలీసులకు సమాచారం అందించాల న్నారు. సామాజికంగా మహిళలు ఎదు ర్కొం టున్న సమ స్యల పరిష్కారానికి ప్రభు త్వ శా ఖలన్నీ సమన్వయంతో పనిచే స్తున్నాయన్నారు. సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర భద్రతా చర్య లపై మహిళలకు అవగా హన కల్పిస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ లకు చట్టాల పై అవగాహన కల్పించాలనే ఆలోచ నతోనే ఈ కార్య క్రమం చేపట్టార న్నారు. ఎక్కడైనా బాల్యవివాహా లు జరి గినా, మహిళలకు సమస్య లున్నా పోలీ సులకు సమాచా రం అందించాలన్నారు. మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇం చార్జ్ ఆలూరు వైకుంఠం జ్యోతి ఆలూరు గవర్నమెంట్ మమత ప్రియ, పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, ఆస్పరి సిఐ శ్రీనివా స నాయక్ దేవనకొండ సిఐ వేణు గోపాల్, ఆలూరు ఎస్సై మన్మథ విజయ్ ఆస్పరి, హోళగుంద, హాలహర్వి ఎస్సై లు , 800 మంది ఆలూరు నియోజకవర్గ ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, అంగ న్వాడి హెల్పర్స్ గ్రామ, వార్డు సచివా లయ మహిళా పోలీసులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## తెలుగు సినిమా గౌరవాన్ని పెంచుదాం

**పల్లె వెలుగు మే 5**



తెలుగు సినిమా నానాటికీ అభివృద్ధి చెందుతోంది. ప్రపంచస్థాయికి చేరింది. ఈ ఒరవడిని కొనసాగిస్తూ మరింత ఉన్నతంగా సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమాలు తీస్తూ తెలుగు సినిమా పరిశ్రమ బలోపేతానికి కృషి చేద్దాం- అని పలువురు దర్శకులు ప్రతినబూనారు. దర్శకరత్న దాసరి నారాయణరావు 79వ జయంతి కార్ర్యకమాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో జరిగాయి. హైదరాబాద్ లోని రవీంద్రభారతి, శిల్పకళావేదికల్లో తెలుగు సినిమా దర్శకుల సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ (టిఎఫ్డిఎ) ఆధ్వర్యంలో కలయిక ఫౌండేషన్ సహకారంతో తెలుగు సినిమా దర్శకుల సంఘం అధ్యక్షుడు ఎన్.శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు, నటీమణులు జయప్రద, జయసుధ, హాస్య నటుడు బాబు మోహన్, ఆర్ నారాయణమూర్తి తదితరులు హాజరై సందేశాలు ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సభలో కన్నడ, తమిళ దర్శక సంఘాల ప్రతినిధులను సత్కరించారు. విజయేంద్ర ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, ఎస్వీ కృష్ణారెడ్డి , వై.కాశీ విశ్వనాథ్, వీర శంకర్, దేవి ప్రసాద్, ఎన్ శంకర్, ధవళ సత్యం, రాంప్రసాద్, గూడ రామకృష్ణ, రావిపల్లి రాంబాబు, రాజా వన్నెం రెడ్డి, ఎస్ ఎస్ పట్నాయక్, రెట్టడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జాతీయస్థాయి ఉత్తమ దర్శకుడిగా బాలీవుడ్ కు దర్శకులు ఆర్ బాల్కికి స్వర్ణ పతకం, ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కోర్టు సినిమా దర్శకుడు రామ్ జగదీష్ కు రజత పతకాన్ని అందించారు. ఎన్టీఆర్ జిల్లా విస్సనపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన సినీ దర్శకుడు బి.వి.రత్నంకు దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వ పురస్కారం లభించింది.

# ఒంటిమిట్ట హరిత హోటల్‌లో కలకలం మహిళపై అఘాయిత్యం, విలేకరి నాలుక తెగిన షాకింగ్ ఘటన

**విలేకరి,ఆటో డ్రైవర్ అరాచకం**

**ప్రతిఘటించిన మహిళ సీసీ పుటేజ్**

**ఆధారంగా దర్యాప్తు వేగవంతం**

**ఒంటిమిట్ట పల్లి వెలుగు ప్రతినిధి మే 6 :**

ఒంటిమిట్టలోని హరిత హోటల్‌లో సంచలన ఘటన వెలుగుచూసింది. ఓ మహిళపై ఇద్దరు వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ప్రతిఘటించిన మహిళ, తనపై దాడి చేసిన విలేకరి నాలుకను కొరకడంతో అది తెగిపడిన ఘటన మరింత సంచలనంగా మారింది. ఘటన ఎలా జరిగింది? ఓ పత్రికలో పనిచేస్తున్న విలేకరి కాయల వ్యాపారం కూడా నిర్వహిస్తున్నాడు. ఇటీవల కూలీలతో కలిసి కాయలు కొనుగోలు చేసిన సమయంలో ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. అనంతరం ఆ మహిళను, ఆటో డ్రైవర్‌తో కలిసి



మద్యం సేవకు ప్రోత్సహించినట్లు తెలుస్తోంది. తర్వాత ముగ్గురు కలిసి ఒంటిమిట్టలోని హరిత హోటల్‌కు చేరుకున్నారు. హోటల్ సిబ్బంది అనుమతి లేకుండా గదిలోకి వెళ్లవద్దని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా లోపలికి ప్రవేశించారు. అఘాయిత్యం మహిళ ప్రతిఘటన గదిలోకి వెళ్లిన అనంతరం మహిళపై ఇద్దరూ వరుసగా అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. ఈ క్రమంలో మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. విలేకరితో జరిగిన పెనుగులాటలో అతని నాలుకను బలంగా కొరకడంతో అది తెగి కిందపడినట్లు తెలిసింది. ఈ



ఘటనతో భయపడిన విలేకరి అక్కడి నుంచి బయటకు పరుగులు తీశాడు. ఆసుపత్రికి తరలింపు గాయపడిన విలేకరి తొలుత ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాడు. అనంతరం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలించారు. అతని పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలి గల్లంతు ఘటన అనంతరం ఆటో డ్రైవర్, బాధిత మహిళను స్థానిక రైల్వే స్టేషన్ వద్ద వదిలేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె గల్లంతై ఉండటంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల దర్యాప్తు ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు హరిత హోటల్‌కు చేరుకుని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలికితీయడానికి ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. భద్రతపై ప్రశ్నలు హోటల్ ప్రాంగణంలో ఈ తరహా ఘటన జరగడం స్థానికంగా భద్రతా లోపాలపై తీవ్ర విమర్శలకు దారి తీసింది. అనుమతి లేకుండా గదుల్లోకి ప్రవేశించడం, సిబ్బంది హెచ్చరికలను పట్టించుకోకపోవడం వంటి అంశాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజల్లో ఆందోళన ఈ ఘటనతో ఒంటిమిట్టలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. బాధితురాలిని త్వరగా గుర్తించి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. (ఇంకా వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది)

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి





**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**సూత్రప్రాయ లేఅవుట్ నమూనా త్వరగా రూపొందించాలి**

**దరఖాస్తుదారులు ఎల్‌టిపిలను సంప్రదించాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పట్టణ ప్రణాళిక యంత్రాంగానికి ఆదేశించారు. మంగళవారం ఆయన స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియ ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా మొత్తం త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. షార్ట్‌ఫాల్ ఉన్న 580 దరఖాస్తులను ఎల్‌టిపి లాగిన్‌కు పంపి, సంబంధిత దరఖాస్తుదారుడికి, ఎల్‌టిపికి సమాచారం ఇవ్వాలన్నారు. వారంతా సమన్వయం చేసుకుంటూ వీలైనంత వేగంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. 478 మంది దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపు సమాచారం ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులు వచ్చిన లేఅవుట్లకు సూత్రప్రాయ లేఅవుట్ నమూనా (ఇన్‌ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్న్ – ఐపిఎల్‌పి) లు రూపొందించాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు సంబంధిత ఎల్‌టిపిలను సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శేషగిరి విజ్ఞాన కేంద్రం ప్రారంభం

**విజయనగరం టౌన్ : పల్లె వెలుగు మే 5**

స్థానిక కె ఎల్ పురంలో నిర్మించిన శేషగిరి విజ్ఞాన కేంద్రం మంగళవారం వేలాదిమంది ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు నాయకులు మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా యు టి ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పలనాయుడు యు టి ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. యు టి ఎఫ్ జిల్లా కమిటీ నూతనంగా నిర్మించిన భవనాన్ని యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సభ గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించారు. రెండవ అంతస్తులో సమావేశం హాల్ ను శేషగిరి తల్లి కోరాడ్ల సూర్యకాంతం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అదే విధంగా యు టి ఎఫ్ కార్యాలయాన్ని ఎస్ ఎస్ ప్రసాద్, శేషగిరి తల్లి సూర్యకాంతం,కుటుంబ సభ్యులు,యు టి ఎఫ్ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతా భాస్కరరావు అధ్యకతన జరిగిన సభ లో భవనాన్ని ప్రారంభించిన యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ .. శేషగిరి విజ్ఞాన కేంద్రం ప్రశ్నించే గొంతులకు కేంద్రంగా ఉండాలన్నారు. ఉద్యమ అవసరాలు కోసం రాష్ట్రంలోనే ఇది అతిపెద్ద భవనమన్నారు. సంఘం ఉద్యమ అవసరాలు కోసమే కాదు ప్రజలు అవసరాల కోసం,ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన భవనం అన్నారు. అనేక విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రంలో ఉన్నాయి అవి ఏవీ ఉపాద్యాయులు నిర్మించినవి కాదు, ఉపాద్యాయులు నిర్మించిన ఏకైక విజ్ఞాన



కేంద్రం శేషగిరి విజ్ఞాన కేంద్రం అన్నారు. ప్రజలందరికీ నాయకుడు శేషగిరి అన్నారు. విద్యార్థి,యువజన,కార్మిక,ప్రజా పోరాటాల్లో శేషగిరి ఉన్నారన్నారు. యు టి ఎఫ్ ఆశయాలను ఆచరణలో నిరూపించిన వ్యక్తి శేషగిరి అన్నారు. ఈ విజ్ఞాన కేంద్రం అన్ని వర్గాలు ప్రజలు కోసం ఉపయోగపడాలన్నారు. రాబోయే కాలంలో అనేక ఉద్యమాలు చేయాల్సిన ఉపాధ్యాయులకు,ఉద్యోగాలకుఎదురుకానున్నాయన్నారు.సమస్యలుశాశ్వత పరిష్కారం కోసం పోరాటాలు మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమాలకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా విజ్ఞాన కేంద్రం ఉండాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శేషగిరి ది విలక్షణమైన శైలి కలిగిన వ్యక్తి అన్నారు. కారల్ మార్క్స్ సమాజాన్ని ఎలా మార్చడం అని చెప్పిన సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి శేషగిరి అన్నారు. ఈ విజ్ఞాన కేంద్రం గొప్ప గొప్ప కార్యక్రమాలు నిర్వహించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కేంద్రం 2020 లో ఎన్ ఈ పి ప్రకటిస్తే ,దాని మీద శేషగిరి అనేక వ్యాసాలు రాయడం జరిగింది,దాని ప్రమాదాన్ని వ్యాసాలు ద్వారా తెలిపారన్నారు. సమకాలీనంగా జరుగుతున్న అంశాలు పట్ల ఆసక్తి ఎక్కువ కలిగిబిఉన్న వ్యక్తి శేషగిరి అన్నారు. నిరంతరం సమాజ మార్పుకోసం పరితపించే వ్యక్తి అన్నారు.ఆయన పేరు మీద ఉన్న భవనం ఆయన ఆశయాలు సాధనకు వేదిక కావాలని ఆకాక్షించారు. అనంతరం డి లిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అనే అంశపై ప్రసంగించారు. అనంతరం యు టి ఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఆయన ఏదైతే పోరాట స్పూర్తి మాలో నింపారో అదే స్పూర్తి నీ కొనసాగించే విధంగా విజ్ఞాన కేంద్రం ఉంటుందన్నారు. ఆయన ఏదైతే స్టడీ సర్కిల్స్ ద్వారా, సెమినార్లు ద్వారా సమాజంలో వస్తున్న రాజకీయ, సామాజిక,ఆర్థిక పరిణామాలపై నిర్వహించారో అదే విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా నిలబడుతుందన్నారు. అనంతరం నిర్మాణ కమిటీ.కన్వీనర్ జె ఏ ఆర్ వి కె ఈశ్వరరావు భవన నిర్మాణ నివేదికను సభ ముందు ప్రవేశ పెట్టి వివరించారు. అనంతరం సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.సుబ్బరామమమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి వి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, ఏపీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, యు టి ఎఫ్ సీనియర్ నాయకులు కె.విజయగిరి, డి.రాము, ఎస్.మురళీమోహన్, పి అర్ టి యు, ఎపి టి ఎఫ్(1938)నాయకులు సభలో పాల్గొని ప్రసంగించారు. కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ మెంబర్ కు స్వాగతం పలికిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**అనంతపురం : పల్లె వెలుగు మే 5**

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ నెంబర్ అంకయ్య గారు మంగళవారం రాయదుర్గం పట్టణంలో కోర్టు ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంకయ్యగారు మాట్లాడారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విద్యార్థి సంఘాలుగా ఎస్ఎఫ్ఐ తనకు మద్దతు ఇచ్చి ప్రచారంలో సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పై ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. విద్యా వ్యవస్థ లోపాలను సరిదిద్దుతూ నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తీరు బాగుందన్నారు. ప్రస్తుతం చెడు దారి పడుతున్న యువతను సక్రమమైన దారిలో పెడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా, సమాజంలో అసమానతలను ప్రశ్నించే నాయకులుగా ఎస్ఎఫ్ఐ తయారుచేస్తుందన్నారు. అలాంటి సంఘం తన గెలుపు కోసం కృషి చేస్తూ మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసి హంగు ఆర్భాటాలతో కొంతమంది నాయకులు గెలిచారని, కానీ అంకయ్య గారు నీతి నిజాయితీలతో ఒక్క రూపాయి డబ్బు పంచకుండా, ఖర్చులు చేయకుండా గెలిచారని అన్నారు.ఇటువంటి నాయకులను ప్రస్తుతం వేళ్ల మీద లెక్కగట్టగలమని అన్నారు. ఇటువంటి మంచి మనసున్న మానవతావాది గెలుపు న్యాయవాదుల గెలుపని అన్నారు. ఈ కార్యక్రమంలో జస్వంత్ రాజేష్, వల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రత్యేక తరగతుల నిర్వహణ గాను ఆర్థిక సెలవులు మంజూరు చేయాలి

**ఎస్ టి యు డిమాండ్**




**విజయనగరం టౌన్ : పల్లె వెలుగు మే 5**

వేసవిలో ప్రత్యేక తరగతుల నిర్వహణ గాను ఆర్థిక సెలవులు మంజూరు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టియు )డిమాండ్ చేసింది. మానగకవరం స్థానిక విజయనగరం అమర్ భవన్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఎస్ టియు విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు వై.అప్పారావు, ప్రధాన కార్యదర్శి డి. శ్యామ్ ఆధ్వర్యంలో పలు కీలక అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై. అప్పారావు మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి పాస్ శాతం 85% రావడం అభినందనీయమని తెలిపారు. అలాగే విజయనగరం జిల్లా రాష్ట్రంలో టాప్-3 స్థానాల్లో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఫలితాల్లో భాగస్వామ్యమైన అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంఘం తరపున అభినందనలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి డి. శ్యామ్ మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్రంలో 85 శాతం పాస్ శాతం నమోదైన నేపథ్యంలో వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం సమంజసం కాదని అన్నారు. ఒకవేళ అలాంటి తరగతులు నిర్వహించాల్సి వస్తే, ఉపాధ్యాయులకు ఆర్థిక సెలవులు లేదా ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇక గడిచిన విద్యా సంవత్సరంలో 10 తరగతి విద్యార్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ అమలు చేసిన "100 రోజుల కార్యాచరణ ప్రణాళిక" సందర్భంగా ఉపాధ్యాయులు సెలవు దినాల్లో పనిచేసినప్పటికీ, వారికి సంబంధించిన కాంపెన్సేటరీ లీవులు ఇప్పటికీ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, స్పాట్ వాల్యుయేషన్ పూర్తై ఫలితాలు విడుదలైనప్పటికీ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన స్పాట్ రెమ్యునరేషన్ ఇంకా ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని సమావేశంలో నాయకులు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ వి. గోవిందరావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ దొర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ని అప్పలనాయుడు, ఎస్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పని చేయకుండా డబ్బులు అడుగుతున్నారు

**ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న చీఫ్‌విప్, ఎంపి**

**ఈపూరు : పల్లె వెలుగు మే 5**




డ్వాక్రా మహిళా సంఘాల నగదును కాజేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి జీవీ ఆంజనేయులు ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు పరిష్కరించకుండా ప్రతి పనికి డబ్బులు డిమాండ్ చేస్తూ నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నాడని వనికుంట వీఆర్వోపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన బచ్చనబోయిన వెంకటేశ్వర్లు తన ఎకరం పొలాన్ని రీసర్వేలో తన దగ్గరి బంధువుకు నమోదు చేశారని, తిరిగి తన పేరుతో నమోదు చేయాలని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నానని ఆవేదన వెలిబుచ్చారు. అంగలూరు గ్రామంలో గతంలో పనిచేసిన డ్వాక్రా యానిమేటర్లు గ్రామ సంఘం డబ్బులు రూ.1.60 లక్షలు కాజేశారని యానిమేటర్ ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకొని కేసులు నమోదు చేయాలని, నగదు రికవరీ చేయాలని ఎస్ఐ కె.వేణుగోపాల్‌ను జీవీ ఆదేశించారు. గతంలో రైతు భరోసా నగదు పడ్డాయని ప్రస్తుతం అన్నదాత సుఖీభవ నగదు పడటం లేదని అంగలూరు గ్రామ రైతులు తెలపగా కలెక్టర్‌తో జీవీ ఆంజనేయులు మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. తమ భూములను 22ఎలో తొలగించాలని రైతులు అర్జీలిచ్చారు. అంగలూరు తండాకు చెందిన జరపల వెంకటేశ్వర్లు నాయక్ అమరావతిలో పనుల కోసం వెళ్లి హత్య చేయబడ్డాడని, నిందితులను శిక్షించేలా చూడాలని వెంకటేశ్వర్లు నాయక్ తల్లి మనవళ్లతో కలిసి జీవీని వేడుకున్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను డెలివరీ ఇవ్వకుండానే ఇచ్చినట్లు మెసేజ్‌లు పంపిస్తూ వాటిని అధిక ధరకు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని వినియోగదారుడు ఎం.శేషయ్య ఫిర్యాదు చేయడంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలకు తహశీల్దార్ ఎ.నళిని, ఎస్ఐకు జీవీ సూచించారు. జీతాలు పెంచాలని పారిశుధ్య కార్మికులు వినతిపత్రం ఇచ్చారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు :మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ, చీఫ్‌విప్ ప్రారంభించారు. గోపువారిపాలెంలో రూ.32 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. బొగ్గరంలో రూ.2.35 కోట్లతో చేపట్టిన సామాజిక భవనం, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. బొగ్గరం గ్రామం నుండి చిట్టాపురం గ్రామం వరకు రూ.1.50 కోట్ల జెడ్‌పి నిధులతో తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎంపి మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా రూ.26 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయన్నారు. బొగ్గరంలోని రక్షితనీటి పథకం మరమ్మతులకు కృషి చేస్తానని, సచివాలయ ఏర్పాటు అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గుండేపల్లి గ్రామంలోని సిమెంట్ రోడ్ల, సైడ్ కాల్వలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఇ డైరెక్టర్ ఆర్.జగ్గారావు, ఎంపిడిఒ ఎ.ఉమాదేవి, పిఆర్ ఏఈ హరినాథ్, సర్పంచ్‌లు గోనుగుంట్ల శ్రీనివాసరావు, పోట్లూరి హైమావతి, నాయకులు పి.రాఘవులు, ఆర్.మురళి, ఎ.కోటేశ్వరరావు, ఎన్.కిషోర్ పాల్గొన్నారు.

# చిరువ్యాపారులు, వెల్డింగ్ కార్మికులకు గ్యాస్ సెగ

**చిలకలూరి పేట : పల్లె వెలుగు మే 5**



అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం స్థానిక చిరు వ్యాపారుల పొయ్యి ఆర్పేస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ ప్రభావంతో గత పది రోజులుగా గ్యాస్ సిలిండర్ల సరఫరాపై తీవ్ర ఆంక్షలు అమలు కావడంతో పట్టణంలోని చిరు వ్యాపారులు, గ్యాస్ వెల్డింగ్ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. గ్యాస్ కొరత కారణంగా టీ కొట్లు, టిఫిన్ సెంటర్లు, సోడా బంక్ నిర్వాహకులు తమ వ్యాపారాలను కేవలం ఉదయం, సాయంత్రం కొద్దిసేపు మాత్రమే నడుపుతూ మిగిలిన సమయాల్లో మూసివేస్తున్నారు. దీంతో షాపు నిర్వాహకులతోపాటు వాటిల్లో పనిచేసే వారు కూడా ఉపాధికి దూరమవుతున్నారు. వాణిజ్య సిలిండర్ల ధర ఈ నెల 7వ తేదీన రూ.115 పెరిగి రూ.2056కు చేరడం, మరోపక్క సరఫరా తగ్గడంతో పట్టణంలో సుమారు 4 వేల మంది వ్యాపారులు, వారిపై ఆధారపడిన మరో 3 వేల మంది కూలీలు, అంటే మొత్తం 7 నుండి 8 వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జనవరి నుండి జూన్ వరకు వ్యవసాయ పనిముట్ల తయారీకి కీలకమైన సీజన్ కావడంతో, వెల్డింగ్ పనులకు గ్యాస్ దొరక్కపోవడం శాపంగా మారింది. గ్యాస్‌తో పాటు వెల్డింగ్‌కు వాడే కార్బైట్ ధర రూ.70 నుండి రూ.100కు, వెల్డింగ్ రాడ్ల ధర రూ. 60 నుండి రూ. 100కు పెరగడం, పెరిగిన ధరల ప్రకారం కూలి రేట్లు పెంచితే కస్టమర్లు రాకపోవడంతో వెల్డింగ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఎదుర్కోని కష్టాలను ఇప్పుడు అనుభవి స్తున్నామని, అద్దెలు కట్టలేక కుటుంబాలు గడవడం కష్టమవుతోందని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని, గ్యాస్ డెలివరీ సమయంలో జరిగే అదనపు వసూళ్లను అరికట్టి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. అన్నపురెడ్డి సాంబయ్య: జనవరి, ఫిబ్రవరి నెలల్లో వ్యవసాయ గొర్రులు ఇతర పనిముట్ల తయారీ మొదలై జూన్ వరకు ఉంటుంది. ఆ తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభమై వెల్డింగ్ పనులు తగ్గుతాయి. ఈ పనులకు తప్పనిసరిగా అవసరమైన గ్యాస్ దొరక్క పనులు చేయలేకపోతున్నాం. షేక్ బాజి : రోడ్లపక్క చిన్నచిన్న గ్యాస్, ఆక్సిజన్‌తో కటింగ్ పనులు చేస్తుంటాం. ఇప్పుడు గ్యాస్ దొరక్కపోవడం ఒకటైతే ఇతర ప్రత్యామ్నాయ వస్తువుల ధరలు పెరిగాయి. కార్బైట్ రు.70 నుంచి రూ.100కు, వెల్డింగ్ రాడ్లు 60 నుంచి రూ.100కు పెరిగాయి. షాపులకు ప్రతినెలా వేలల్లో అద్దె కట్టాల్సి రావటంతో గడ్డురోజులు ఎదుర్కొంటున్నాం. పోనీ మేమూ రేట్లు పెంచితే పనులు ఉండవు.

# ప్రపంచ శాంతి కోసం కవుల గళం

**సత్తెనపల్లి : పల్లె వెలుగు మే 5**



ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, తెలుగు భాష విరాజిల్లాలి అని కవులు రచయితలు తమ కవిత్వాలతో తమ భావాలను వ్యక్తపరిచారు. ఉగాది సందర్భంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, ఉషోదయ కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం కవిసమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు గద్దె చలమయ్య ప్రారంభోపన్యాసం చేశారు. భావాలను ఎదుటివారికి అర్థమయ్యేటట్లు చేయడానికి భాష కావాలని, ఎవరికైనా మాతృభాషలోనే మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అలాగని ఇతర భాషలను ద్వేషించకూడదని, సొంతభాషను తక్కువ చేసుకోకూడదని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయిని శివలక్ష్మి, రిటైర్డ్ ఉద్యోగి కొరబండి ఆంథోని, ఉపాధ్యాయులు ప్రత్తిగడుపు సత్యనారాయణరాజు, ఎస్ఎం సుభాని, కలపాల ప్రేమ్‌కుమార్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సరికొండ రమాదేవి, కళాకారులు జొన్నలగడ్డ రత్నరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జగన్నాథరావు తదితరులు కవితలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కవి కొరబండి ఆంథోనీ రచించిన 'కొరబండి కవిత్వం' పుస్తకాన్ని ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు పిన్నమనేని పాములయ్య, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు ఆవిష్కరించారు. అనంతరం సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారులు ముట్టే రాంబాబును అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. ఎస్ఎం సుభాని, కలపాల ప్రేమ్‌కుమార్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సరికొండ రమాదేవి, కళాకారులు జొన్నలగడ్డ రత్నరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జగన్నాథరావు తదితరులు కవితలను చదివి వినిపించారు. ఎస్ఎం సుభాని, కలపాల ప్రేమ్‌కుమార్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సరికొండ రమాదేవి, కళాకారులు జొన్నలగడ్డ రత్నరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జగన్నాథరావు ఈ సందర్భంగా కవి కొరబండి ఆంథోనీ రచించిన 'కొరబండి కవిత్వం' పుస్తకాన్ని ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు పిన్నమనేని పాములయ్య, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు ఆవిష్కరించారు. అనంతరం సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారులు ముట్టే రాంబాబును అవార్డును ప్రదానం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా రాంబాబు తాను ప్రదర్శించిన నాటకాల్లోని కొన్ని సంభషణలను చెప్పి అలరించారు. అనంతరం కవులను సత్కరించారు. కార్యక్రమంలో కళాకారులు మాతంగి సాంబశివరావు, బి.లక్ష్మయ్య, హోటల్ ప్రసాద్, జొన్నలగడ్డ రత్నరాజు, బెజగం రవికుమార్, ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ, ఐ.అరుణ, పి.వీరేశం, ప్రజానాట్య మండలి కళాకారులు డి.నాగేశ్వరరావు, పెద్దిరాజు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కె.జగన్ మోహన్‌రావు, కె.హనుమంత రావు, ఎ.వెంకటనారాయణ, జె.రాజకుమార్ జ్యోతి, ఎం.వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పి.వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు, లూర్దయ్య, ఎన్.శ్రీధర్‌బాబు, ఐ.లింగయ్య, రైతు పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి రూ.15 వేలతో పుస్తకాలు



**మాచర్ల : పల్లె వెలుగు మే 5**

పట్టణానికి చెందిన నవోదయ సైకిల్ షోరూం యజమాని కటకం శేషగిరిరావు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అమూల్యమైనవని ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా రూ.15 వేల విలువైన పుస్తకాలను మాచర్ల పట్టణ గ్రంథాలయానికి శేషగిరిరావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ శేషు తన తండ్రి విశ్వనాథం జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వీల్‌చైర్లు, కుర్చీలు, బెంచీలు అందించడం, గ్రంథాలయాలకు పుస్తకాలు అందించడం, మజ్జిక కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులు అందించడం వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలు శేషు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రంథాలయ అధికారి మాచర్ల మెర్సీ మాట్లాడుతూ ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చే విలేకరి రమేష్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారి ఇబ్బందులను గమనించి పుస్తకాల అవసరాన్ని గుర్తించి తన స్నేహితుడు శేషుకు తెలియజేయడంతో, ఆయన స్పందించి పుస్తకాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఒ వి.నాగయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.ఆదినారాయణ, రచయిత పి.సతీష్‌బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జి.కిరీటిరెడ్డి, వాసవి క్లబ్ చైర్మన్ ఒ.చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్ ఎం.సుందరరావు, చినాలాలూ సాహెబ్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, అవసమైన సదుపాయాలు సమకూర్చేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిషోర్, కె.నాగేశ్వరరావు, యాకోబు, రమేష్, ఆర్.కృష్ణ పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నాలో సిహెచ్ నర్సింగరావు**



**తిరుపతి బ్యూరో : పల్లె వెలుగు మే 5**

రెండేళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసండ అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ ఁ కాళ్లు అరిగేలా పొట్ట చేత పట్టుకొని తిరుగుతున్న స్విమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, చైర్మన్ బిఆర్ నాయుడు ముందుకు రావాలని, వారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. తిరుపతి నగరం కపిల్ తీర్థం రోడ్డులోని టిటిడి పరిపాలన భవనం ఎదుట స్విమ్స్ కార్మికులు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ అధికారులు తమను శానిటేషన్ హోదా నుంచి తప్పించి వార్డు బాయ్ లుగా గుర్తించాలని చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తాము చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రస్తుత కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓ, స్విమ్స్ డైరెక్టర్ ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు ప్రకటించారని, మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని, శానిటేషన్ హోదాను రద్దు చేస్తామని హామీని ఇచ్చారని గుర్తు చేశారు. పది నెలలు పూర్తవుతున్నా అమలు చేయకపోవడంతో అనివార్యమై గత 68 రోజులుగా ఎర్రటి ఎండల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న ఇఒ సైతం కార్మికుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 6వ తేదీన జరిగే బోర్డు సమావేశంలోనైనా ఈ సమస్యకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, ఎస్.జయచంద్ర, మాధవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భూములివ్వాలని బలవంతం పెట్టొద్దు

**ప్రభుత్వం మారితే మా గతేమిటి**

**ధరలు, జీతాలు, ఫీజులు పదేళ్ల కిందట ఇంతే ఉన్నాయా?**

**భూసమీకరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో రైతులు**

**తుళ్లూరు (గుంటూరు జిల్లా): పల్లె వెలుగు మే 5**

భూములివ్వాలని ప్రభుత్వం బలవంతం చేయొద్దని, 2029లో ప్రభుత్వం మారితే మాగతేమౌతుందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమిలో రెండవ విడత భూసమీకరణ నోటిఫికేషన్‌పై సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్లు టి.రాధిక, గూనయ్య ఆధ్వర్యంలో మంగళవారం 'బహిరంగ విచారణ, అభ్యంతరాల పరిగణన' సభ నిర్వహించారు. ఈ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో నెలలోపు ప్రజాభిప్రాయ సేకరణ చేసి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తీసుకోవాల్సిన దృష్ట్యా సభ జరిగింది. రెండవ విడత భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు కౌలు రూ.40 వేలు, రైతు కుటుంబానికి రూ.1.50 లక్షల రుణమాఫీ చేసేలా జిఒలు వచ్చినట్లు అధికారులు చెప్పారు. ప్లాట్ల గజాలు మాత్రం తొలివిడత భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్లు గానే 1250 గజాలు ఇస్తారని చెప్పగా రైతులు ఆందోళన వ్యక్తం



చేశారు. భానుప్రకాశ్, కె.కృష్ణార్జునరావు, మాధవరెడ్డి, సరిపూడి సాంబశివరావు మరికొంతమంది రైతులు మాట్లాడుతూ పదేళ్ల క్రితం భూములిచ్చిన రైతులకు ఇచ్చిన మాదిరిగా 1250 గజాలు నివాస, వాణిజ్య ప్లాట్లు ఇస్తామనడం అన్యాయమని అన్నారు. అప్పుడు పాల ప్యాకెట్ ధర ఎంత? మీ జీతం ఎంత? ఇప్పుడెంత? నారాయణ, చైతన్య కళాశాలల్లో ఫీజులు అప్పుడెంత? ఇప్పుడెంత? అని ప్రశ్నించారు. హద్దూ అదుపూ లేకుండా త్యాగం చేసుకుంటూ పోవాలా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపి, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఏటా జీతాలు పెంచుకుంటున్నారుగా అని నిలదీశారు. రూ.50 వేల కౌలు, ప్లాటు 1500 గజాలు, రుణమాఫీ రూ.3 లక్షలు ఇవ్వాలని, ఆరునెలల్లో ప్లాట్లు అభివృద్ధి చేసి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ప్లాట్లు ఎక్కడిస్తారో చెప్పాలన్నారు. గ్రామంలో ఆరు వేల ఎకరాలుందని, గుంతల్లో, విద్యుత్ లైన్‌ల కింద భూములున్నవాళ్లు, భూములు కొన్నవాళ్లు ల్యాండ్ పూలింగ్‌లో భూములిస్తారని, మిగిలిన వారు ఇవ్వకపోతే ప్లాట్ల అభివృద్ధి సంగతేమిటని ప్రశ్నించారు. త్వరగా భూములిస్తే అభివృద్ధి చేస్తారని అధికారులు చెప్పారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలిచ్చారని రైతులు అడగగా 200 ఎకరాలు ఇచ్చారని చెప్పారు. ఈ ఏడాది పంటలు పండించాలా..? వద్దా? అని అడిగగా సమాధానం చెప్పలేదు. భూమిలేని వ్యవసాయ కార్మికులు రెండువేల మంది ఉన్నారని, వారికి అమరావతి నెలవారీ పింఛను రూ.10 వేల చొప్పున ఇవ్వాలని రైతులు కోరారు. గ్రామంలో రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇష్టపూర్వకంగా భూములిస్తే తీసుకోవాలే తప్ప ఫోన్‌లు చేసి బలవంత పెట్టొద్దన్నారు. డిప్యూటీ కలెక్టర్ రాధిక సమాధానమిస్తూ రెండవ విడత భూసమీకరణ నిమిత్తం నోటిఫికేషన్ విడుదల చేసిన దృష్ట్యా ఫోన్‌లు చేసి సమాచారం చెబుతున్నామే తప్ప భూములివ్వాలని ఎవర్నీ బలవంతం చేయడం లేదన్నారు. రైతులు, కార్మికులకల అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : చమర్తి

**రాజంపేట : పల్లె వెలుగు మే 5**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్రాజు పేర్కొన్నారు. పార్టీ ఆదేశానుసారం తాను కూడా ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వారికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఆదివారం పట్టణం లోని 8వ వార్డు నందు పర్యటిస్తూ ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని తెలియజేశారు. అంతకు ముందు వార్డు నందు పర్యటిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పథకాల పంపిణీ పై చమర్తి ఆరా తీశారు. అదేవిధంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వార్డు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గానికీ జగన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, వార్డు అధ్యక్షులు



రవికుమార్ శెట్టి, మున్సిపల్ కౌన్సిలర్లు గుగ్గిళ్ళ చంద్రమౌళి, మీసాల వెంకటసుబ్బయ్య, రాజేష్, మాజీ కౌన్సిలర్లు మనుబోలు వెంకటేశ్వర్లు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, వార్డు అధ్యక్షులు పీరు సాహెబ్, యువ నాయకులు మహమ్మద్ అలీ, అంజిబాబు, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గంగోత్రి నుంచి గంగాసాగరం వరకూ నిర్ణయాత్మక విజయాలు

**పల్లె వెలుగు మే 5**

దేశ భవిష్య రాజకీయాలమీద ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం బలంగా ఉండబోతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో చతికిలబడిన భారతీయ జనతాపార్టీకి సమధికోత్సాహాన్ని ఇచ్చిన తీర్పు ఇది. బీజేపీ, దాని... దేశ భవిష్య రాజకీయాలమీద ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం బలంగా ఉండబోతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో చతికిలబడిన భారతీయ జనతాపార్టీకి సమధికోత్సాహాన్ని ఇచ్చిన తీర్పు ఇది. బీజేపీ, దాని మిత్రపక్షాల చేతుల్లో దేశంలోని 22 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఉంటాయి. దేశవ్యాప్తంగా ఇంతటి విస్తరణ, ఆధిపత్యం ఆరున్నర దశాబ్దాల తరువాత చూస్తున్నాం. సభలో తగిన సంఖ్యాబలం లేక, రెండు పార్టీలమీద ఆధారపడిన బీజేపీ, తాను దేశవ్యాప్తంగా చేయలేని చట్టాలను, చర్యలను రాష్ట్రాల స్థాయిలో దూకుడుగా అమలు చేయగల ధైర్యాన్ని, నైతిక శక్తినీ ఆ పార్టీకి ఈ ఎన్నికలు ఇచ్చాయి. విపక్షాల కంచుకోటలనీ, కూల్చడం అసాధ్యమనీ అనుకున్నవి కూడా వరుసగా కూలిపోతున్నాయి. గంగోత్రి నుంచి గంగాసాగరం వరకూ విస్తరించిన విజయం ఇది అన్నారు ప్రధాని నరేంద్రమోదీ. జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ జన్మస్థలాన్ని ఏడున్నర దశాబ్దాల తరువాత గెలుచుకున్నందుకు ఆయన సంతోషానికి అవధుల్లేవు.హిందూత్వంతో ఇంకొంత వేళ్ళూనడానికీ, విస్తరించడానికీ అసోంబెంగాల్ మోడల్ ఇకపై బీజేపీకి మరింత ఉపకరిస్తుంది. హేమంత శర్మ విద్వేషపూరిత వ్యాఖ్యలు, బుల్‌డోజర్ కూల్చివేతలు అసోంలో ఆశించిన ఫలితాన్నిచ్చాయి. ఇక్కడి నియోజకవర్గాల పునర్విభజన, పొరుగున



బెంగాల్‌లో 'సర్' పేరిట తృణమూల్ ఓటు బ్యాంకు అయిన ముస్లిం ఓటర్ల ఏరివేత ఈ విజయాలకు కారణమని విపక్షనేతలు ఆడిపోసుకోవడం సహజం. 90లక్షల మంది ఓటర్లను గాలికొదిలేసి, బెంగాల్‌ను బీజేపీకి అప్పగించి తనను నియమించినవారి రుణం జ్ఞానేశ్‌కుమార్ తీర్చుకున్నారట. అసోం, బెంగాల్‌లో బీజేపీ ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు ఏరివేత హామీలు బాగా పనిచేశాయి. లక్షలాదిమంది బంగ్లాదేశీ ముస్లింలు స్థానిక హిందువుల కూడు గూడు లాగేసుకుంటున్నారని, ఉద్యోగ ఉపాధులకు గండికొట్టి, అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్న ప్రచారం ప్రభావం చూపింది. బంగ్లాదేశ్ నుంచి షేక్ హసీనా నిష్క్రమణ, మహ్మద్ యూనిస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏలుబడిలో హిందువులపై జరిగిన దాడులు ఈ సరిహద్దు రాష్ట్రాల్లో ముస్లిం వ్యతిరేకతను పెంచడానికి, హిందూ ఓటుబ్యాంకును సృష్టించుకోవడానికీ బీజేపీకి ఉపకరించాయి. బంగ్లాకు ఆనుకొని ఉన్న ఈ రెండు ప్రధాన రాష్ట్రాలు బీజేపీ చేతిలో ఉండటం ఆ దేశంతో భావి సంబంధాలను ప్రభావితం చేయవచ్చు. మూడున్నర దశాబ్దాల పాటు కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న బెంగాల్‌ను ఏ తరహా వీధిపోరాటాలతో మమత లాక్కున్నదో, అంతకుమించిన యుద్ధతీవ్రతతో బీజేపీ ఆమె నుంచి దానిని ఇప్పుడు వశపరచుకుంది. మమతను ముస్లిం అనుకూల వ్యక్తిగా కంటే, హిందూ వ్యతిరేకశక్తిగా చూపడంలో బీజేపీ విజయం సాధించింది. పంచాయతీల్లో సైతం పార్లమెంట్ ఎన్నికల స్థాయిలో పోరాటం చేసే బీజేపీ, బెంగాల్ వశం కోసం సర్వశక్తులూ ఒడ్డింది, మమతను దించడానికి దారులన్నీ వాడుకుంది. మోదీ, అమిత్‌షాలు పాల్గొన్న 80 సభలు, ర్యాలీలు సువేందు అధికారి పోరాటానికి మరింత శక్తినిచ్చాయి. గ్రామీణ ప్రాంతాలతోపాటు, పట్టణాలనూ, రాష్ట్ర రాజధానిలోని అధిక స్థానాలనూ బీజేపీ వశం చేసుకుంది. కేరళలో మూడుస్థానాలు గెలుచుకోవడం కూడా శుభశకునమే. తమిళనాడులో అధికారం కొత్తగా పుట్టిన విజయ్ పార్టీకి పోయినా, డీఎంకే ఓడిపోవడం బీజేపీకి సంతోషం కలిగించే పరిణామం. విజయ్ ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనే కాదు, రాష్ట్ర రాజధానిలోనూ స్పష్టంగా ఉంది.ఐదు దశాబ్దాలుగా రెండు ద్రవిడ పార్టీల మధ్య అధికారాన్ని మారుస్తూ వచ్చిన తమిళులు వాటిని నిర్దయగా వెనక్కు నెట్టి, ద్రవిడోద్యమంతో ఏ బంధంలేని సినీ హీరోను విజేతను చేశారు. ఓ గుప్పెడు స్థానాలు తక్కువపడినప్పటికీ, విజయ్ గాలికి స్టాలిన్, కొందరు మంత్రులు కొట్టుకుపోవడం, ఏ పార్టీకైనా, కూటమికైనా స్పష్టమైన మెజారిటీ ఇచ్చే తమిళనాడులో తొలిసారిగా త్రిశంకు సభ ఏర్పడటం ఆశ్చర్యకరమైన పరిణామాలు. ఏ రాజకీయ అనుభవం లేకుండా, పార్టీ పెట్టిన స్వల్పకాలంలోనే ఇంతటి విజయాన్ని సాధించడం ఎన్టీఆర్‌ను గుర్తుకు తెస్తుంది.

# క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

**రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**ఘనంగా ప్రారంభమైన 5వ ఎపి కప్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు**



**విజయ నగరం టౌన్ : పల్లె వెలుగు మే 5**

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఇ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ఐదో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. రాష్ట్రం నుంచి, జిల్లా నుంచి కూడా ఎంతోమంది ఉత్తమ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి గొప్ప పేరుప్రతిష్టలు సంపాదించారని చెప్పారు. భారత క్రికెట్ జట్టు క్రీడాకారిణి శ్రీ చరణ్, ఒలింపిక్ క్రీడాకారిణి జ్యోతి ఎర్రాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు చొప్పున నగదు బహుమతిని, ప్రభుత్వ ఉద్యోగాన్ని, 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి వారి ప్రతిభను గౌరవించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం కోటా ఇస్తున్నామని, ఇటీవల డిఎస్సీలో ఏకంగా 420 మందికి ఈ కోటాలో ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తం, తైక్వాండో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, గౌరవాధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ క్రీడాకారుడు, తెలంగాణా రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె.శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు, జిల్లా స్కూలు గేమ్స్ సెక్రటరీ కె.గోపాల్‌లతో పాటు పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

# బనవాసి నవోదయ విద్యాలయ సమితిలో జరుగుతున్న అక్రమ ప్రవేశాలపై విచారణ జరిపించాలి

**నవోదయ విద్యాలయ సమితి రీజినల్ ఆఫీస్ లో డిప్యూటీ కమిషనర్ కి విద్యార్థి సంఘాలు ఫిర్యాదు**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 5**

కర్నూలు జిల్లా బనవాసి నవోదయ విద్యాలయ సమితిలో జరుగుతున్న అక్రమ ప్రవేశాల పై పూర్తి విచారణ జరిపాలని దీజ, ూజ, ూ మైనార్టీ విద్యార్థి సమాఖ్య, ఖూఫీ× విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవోదయ రీజనల్ డిప్యూటీ కమిషనర్ దీ. చక్రపాణి కి వినతి పత్రం అందజేశారు అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి శేఖర్ నాయుడు, ఉదయ్ మాట్లాడుతూ నవోదయ ప్రవేశాలలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆధార్ కార్డును సైతం కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు తప్పుదోవ పట్టిస్తూ పిల్లల వయసును తారుమారు చేస్తూ ఒకటికి రెండుసార్లు నవోదయ ప్రవేశ పరీక్షకు ఒకటికి రెండు సార్లు అప్లై చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని గ్రామీణ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు బోగస్ ౧.జ, లు రికార్డు షీట్స్ సృష్టించి నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష పేరుతో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని డిప్యూటీ కమిషనర్ కి వివరించి తక్షణమే బనవాసి నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ కమిటీ ను ఆదేశించి విచారణ నిర్వహించవలసిందిగా , మరియు నవోదయ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు దరఖాస్తు చేసే సమయంలో ఒకేసారి అప్లై చేయడానికి మాత్రమే దరఖాస్తు ఫారం ఉండే విధంగా సాఫ్ట్ వేర్ ను అప్డేట్ చేసి న్యాయమైన విద్యార్థులకు సీటు అందేలా చూడాలని , అదేవిధంగా రెండవసారి మూడవ సారి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థుల అక్రమ ప్రవేశాలను అరికట్టి నవోదయ విద్యాలయ సమితిలో ఎటువంటి అక్రమ ప్రవేశాలకు చోటు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com